*Issued on 21-11-60*

Volume : II
No. 3

26th February, 1960
(Friday)

7th Phalguna
1881 S.E

20 FEB 1961

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

**Part II —Proceedings other than Questions and Answers.**

## *CONTENTS*


| | Pages |
|---|---|
| Calling attention to matters of Urgent Public Importance | [187-190] |
| re :- Wholesale abstinence of the Village Officers of Guntur District from the Jamabandi | |
| re :- Left side Canal of Paleru Project in Khammam Taluk. ... ... | |
| Papers Laid on the Table of the House | [190-191] |
| Amendment Rule under the Madras Survey and Boundaries Act, 1923. ... ... | |
| Rules made under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959. | |
| Government Motion | |
| re : Nomination of a member to the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959 ... | [191-192] |
| General Discussion on the Budget for the year 1960-61 . ... | [192-240] |


Note.- *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*(Part II—Proceedings other than Questions and Answers)*

## OFFICIAL REPORT

**Fortieth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.**

---

## Andhra Pradesh Legislative Assembly

*Friday, the 26th February, 1960.*

The House met at Nine of the Clock.

*[Mr. Speaker in the Chair]*

QUESTIONS AND ANSWERS

( See Part I. )

### *Calling attention to matters of Urgent Public Importance re :- Wholesale abstinence of the Village Officers of Guntur District from the Jamabandi*

*Mr. Speaker* :—There is a motion under Rule 74 given by Sri Putumbaka Sreeramulu. It reads : "Calling attention of hon. Minister for Revenue......Wholesale abstinence of the Village Officers of Guntur District from the Jamabandi and uniformly applying four months leave thereby bringing village administration to a standstill.

*శ్రీ వి. శ్రీరాములు (దుగ్గిరాల) :—అధ్యక్షా, ఈ ఫిబ్రవరి నెలనుంచి ఆరంభమై జరిగే జమాబంది రోజులలో గుంటూరు జిల్లా గ్రామోద్యోగుల సంఘమువారు దీర్ఘ కాలపు శెలవు అనగా మూడు నాలుగు నెలలు సెలవును అందరూ పెట్టడానికి సంఘము తీర్మానం చేసుకున్నారు. ఇతర సిబ్బందితోపాటు వారికి రావలసిన కరువు భత్యము మంజూరుచేసి ఇవ్వడం లేదనే కారణంతో ఒకవిధమైన protest గా వారు ఈ తీర్మానం చేసుకుని హాజరుకాకుండా ఉండాలని నిర్ణయం చేసుకున్నట్లు తెలుస్తున్నది. దానిపైన, వినుకొండ తాలూకాలో జరగవలసిన జమాబందికి కలెక్టరు హాజరైనప్పటికీ కూడా గ్రామోద్యోగులు హాజరుకాలేదు. ఈ నిర్ణయాన్ని

ప్రభుత్వముతో సంప్రదింపులు జరుపడానికి హైదరాబాదు వచ్చి పోయినట్లు తెలుస్తున్నది. కాబట్టి ఏ విధమైన నిర్ణయాలు దీనిపైన ప్రభుత్వము తీసుకున్నది, కలెక్టర్లకు ఉత్తరవులు ఇచ్చినది; అక్కడ జరుగుతున్న సమాచారాన్ని మంత్రిగారు వివరంగా సభ వారికి తెలియచేయవలసినదిగా కోరుతున్నాను

**ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి)**:—అధ్యక్షా! గుంటూరు జిల్లాలో వినుకొండ, మరియు సత్తెనపల్లి తాలూకాలలోని గ్రామాధికారులు, గ్రామనౌకర్లను కలుపుకొని వారు ఒక్కసారి 1—1—1960 నుండి, 30—4—1960 వరకు సెలవు దరఖాస్తులు పెట్టినట్లు 2—2—1960 న రేడియో సందేశము అందినది. మరియు వారికోరిక — 6 రూపాయలు కరువు బత్యంలో హెచ్చించుటకు గవర్నమెంటు ఒప్పుకొనేంతవరకు జమాబంది పనికూడ 1—2—60 నుండి చేయము అని వారు తీర్మానించినట్లు తెలుపబడింది. గ్రామాధికారులకు ప్రస్తుతము ఈ క్రింది మాదిరిగా కరువు బత్యము ఇవ్వబడుచున్నది.

Headman కు మాసమునకు రూ. 3—0—0

కరణమునకు మాసమునకు రూ. 5—0—0

గ్రామనౌకరుకు మాసమునకు రూ. 7—0—0

కరువు బత్యంలో ఏదైన హెచ్చింపు చేయవలసిన అవసర సమస్యను Village Officers Enquiry Committee ప్రత్యేకముగా విచారించి ఈక్రింది మాదిరిగా నివేదించినది. గ్రామాధికారి, గ్రామనౌకరు part-time Government servants అని భావింపబడుదురు గనుక వారి కరువుబత్యం హెచ్చించేబదులు వారి జీతంలో హెచ్చింపు చేసిన అది వారికి మంచి సహాయము కాగలదు. కరువుబత్యము ఏదైన దూరభవిష్యతులో మార్చబడవచ్చును కాని దీనిలో హెచ్చింపు తాత్కాలికము కాదు. అది స్థాయికమైనది అందువల్ల village headman జీతంలో రు. 3, కరణం జీతంలో రు. 5, గ్రామనౌకరు జీతంలో రు. 2 హెచ్చించవలసినదని ఈ కమిటీ సిఫార్సు చేసినది. పై సిఫార్సు గవర్నమెంటుచే అంగీకరించబడింది. మరియు గ్రామాధికారుల వేతనములు 1—1—58 నుండి ఈ క్రింది మాదిరిగా హెచ్చింపబడినవి. Village headman కు రు. 3—0—0; గ్రామ కరణమునకు రు. 5—0—0 గ్రామనౌకరుకు రు. 2—0—0. ఈ విధముగా హెచ్చించినందుకు గ్రామ headman కు రు. 20, గ్రామకరణమునకు రు. 28, గ్రామనౌకరుకు రు. 20 అయినది. దీనివల్ల 14,88,840 రూపాయలు హెచ్చు ఇవ్వవలసి వచ్చింది

ఇదికాకుండా ఇతర Government servants వలె గ్రామాధికారులకు కూడ విద్య మరియు మెడికల్ అనుకూలత, కన్సెషన్ ఇంతకుపూర్వమే ఇవ్వబడినవి గ్రామాధికారులు తమకు సంబంధించిన గ్రామములలోనేకాక ఇతర గ్రామాలలో కూడ ఇతర పనులు, కంట్రాక్టులు మొదలగునవి చేయవచ్చు గ్రామాధికారులు, మరియు గ్రామనౌకరులు తమ కోర్కెలను చట్టబద్ధంగా తెలిపిన గవర్నమెంటు తప్పకుండా వాటిని విచారించగలదు కాని ప్రస్తుతము అవలంబించిన చర్యలను ఎంత మాత్రము సహించజాలదు గవర్నమెంటు కేవలం చూస్తూనే వుండజాలదు గ్రామాధికారులకు సెలవు దరఖాస్తులు వాపసు తీసికోవలసినదిగా, లేనిచో వారిపై తగు చర్య తీసికోబడునని నోటీసులు జారిచేయవలసినదిగా కలెక్టరుకు ఉత్తర్వులు ఇవ్వబడినవి గుంటూరు జిల్లాలోని తొమ్మిది తాలూకాలలోను, ఒంగోలులో పూర్తిగానూ, పలనాడులో కొంతవరకు జమాబంది పని చేయబడింది. సత్తెనపల్లి, రేపల్లె, నర్సరావుపేట మరియు వినుకొండ తాలూకాలలో పని ఆగిపోయినది. ఇతర తాలూకాలలో జమాబంది విషయములో ఏమీ ఆటంకములు లేవు. ఇంతవరకు జిల్లాలోని 7 తాలూకాలలోని గ్రామాధికారులు మరియు గ్రామనౌకర్లలో 1521 మంది సెలవుదరఖాస్తులు పెట్టినారు. గుంటూరు మరియు తెనాలి తాలూకాలలో తప్ప అందులో 548 దరఖాస్తులు వాపసు తీసికోబడినవి. తాలూకావారి వివరములు ఈ క్రింది విధముగా వున్నవి.

| తాలూకా పేరు— | వచ్చిన దరఖాస్తుల సంఖ్య— | వాపసుతీసుకొన్న దరఖాస్తుల సంఖ్య. |
|---|---|---|
| 1. వినుకొండ | 304 | 274 |
| 2. నర్సరావుపేట | 285 | 42 |
| 3. పలనాడు | 182 | 161 |
| 4. సత్తెనపల్లి | 389 | 18 |
| 5. ఒంగోలు | 114 | 23 |
| 6. బాపట్ల | 133 | 26 |
| 7. రేపల్లె | 74 | 4 |

ఈ పరిస్థితి ఇప్పుడు వుంది.

## *Left side Canal of Paleru Project in Khammam Taluk*

***The Minister for Public Works (Sri A. Satyanarayana Raju)** :—Sir, the left bank channel of Paleru project is functioning well and is not in need of any urgent repairs. It is now serving an ayacut of 13,000 acres in the Abi

season. The registered ayacut of the tank is 14,170 acres. Out of this, an ayacut of 13,000 acres is being served by the left bank channel. The ryots are using old methods of irrigation and allowing water to flow over the fields, due to which the average working duty is going lower than the expected duty. If the ryots take improved methods of irrigation the same quantity of water can be used to irrigate a greater area. The question of remodelling this channel will be taken up along with the canal system of Nagarjunasagar left bank channel which is proposed to be dropped into Paleru and taken out covering the commanded area of Paleru Project also. Until that time, the channel needs no remodelling now for the present. The first phase of the Nagarjunasagar Project is expected to be completed by 1965. The remodelling of the left Bank channel of Paleru does not appear to be necessary just now for the present.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):- మూడు రోజుల క్రిందట ఎసైన్‌మెంట్ రూల్స్ table పై పెడతామని చెప్పారు. ఇంతవరకు పెట్టలేదు. రెవెన్యూ డిమాండు చర్చకు రాబోతున్నది కనుక వాటి అవసరం చాలా వుంటుంది కనుక త్వరగా ఇప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఎసైన్‌మెంట్ రూల్స్ గురించి G. O లు వున్నాయి వాటిని వెంటనే పంపమని చెప్పాను వాటిని మీ డిపార్టుమెంటు వారు పంపలేదు. రేపు పంపవలసినదని కఠినమైన ఉత్తర్వు ఇవ్వండి.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— పంపించవలసిందిగా ఇదివరకే order ఇచ్చాను. పంపకపోతే వెంటనే వచ్చేటట్లు చూస్తాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) :- ఇదివరకే order ఇచ్చామని మంత్రి గారు చెప్పారు. సెక్రటేరియట్‌లో వున్న G. O తమకు రావడానికి 4, 5 రోజులు అయినదంటే - దీనిని మీరు consider చేయాలి.

మిస్టర్ స్పీకర్ :- మీరు కూర్చోండి - It will come in due course

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### Amendment Rule under the Madras Survey and Boundaries Act, 1923.

*The Deputy Chief Minister (Sri K. V. Ranga Reddy)* :- Sir, I beg to lay on the Table under sub-section (3) of Section

26 of the Madras Survey and Boundaries Act, 1923, copies of the amendment Rule under the said Act, published at pages 861-862 of the Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette, dated the 31st December, 1959.

*Rules made under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.*

*The Minister for Planning (Sri P. Ranga Reddy)*:-Sir, I beg to lay on the Table under sub Section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of the rules made in exercise of the powers conferred by sub-section (1) of Section 69 of the said Act and notified in the Andhra Pradesh Gazette, Rules Supplement to Part-I Extraordinary, dated the 7th December, 1959 and the Andhra Pradesh Gazette dated the 17th December, 1959.

*Mr. Speaker* :—Papers laid on the Table.

## *GOVERNMENT MOTION*
## *re-Nomination of a member to the Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959.*

*The Chief Minister (Sri D. Sanjivayya)*:-Sir, I beg to move: "That the Members of this House do proceed to elect in the manner prescribed under Rule 152-V to fill the vacancy in the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959.

I move that Sri P. Ranga Reddy, (Minister for Planning) be nominated in the vacancy caused by the resignation of Sri Rallapalli Achutaramaiah".

*Mr. Speaker* :—Motion moved.

(Pause)

*Mr. Speaker* :—The question is:

"That the Members of this House do proceed to elect in the manner prescribed under Rule 152-V to fill the vacancy in the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959.

I move that Sri P. Ranga Reddy (Minister for Planning) be nominated in the vacancy caused by the resignation of Sri Rallapalli Achutaramaiah".

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ – ఇది అంగీకరించబడింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :- జోనల్ కౌన్సిల్‌కు సంబంధించిన proceedings సప్లయి చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు అందువల్లనే మొన్న ఒక question discuss చేయలేదు.

శ్రీ డి. సంజీవయ్య :- రేపు అందచేస్తాము.

## *General Discussion on the Budget for the year 1960-61*

*శ్రీ మహమద్ తహసీల్ (భద్రాచలం–జనరల్) :— అధ్యక్షా! ఆర్థిక మంత్రిగారు 36 పేజీల బడ్జెటు ఉపన్యాసాన్ని చదివారు. ఆ 36 పేజీలలో ఎక్కడా ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధిని గురించి ప్రత్యేకంగా చెప్పలేదు. విశాలమైన ఏజన్సీ ప్రాంతాలపై, లతులాది గిరిజనులున్న ప్రదేశాలపై చిన్నచూపు చూపటం న్యాయం కాదని నేను భావిస్తున్నాను. భద్రాచలం వద్ద ఒక వంతెన నిర్మిస్తున్నామని చెప్పటం, దానికి కొంత డబ్బు కేటాయించటం సంతోషకరమైన విషయమే. ఒక్క వంతెనలో అక్కడ రహదారులన్నీ బాగుపడతాయని అనుకొనటానికి వీలులేదు. అక్కడ పాత రహదారులు చాలా వున్నాయి. High ways road ఒకటి వుంది. అది సుమారు 100 మైళ్ళు పొడవు వుంది. అక్కడ విపరీతంగా వాగులు ప్రవహించటం వల్ల ఆరుమాసాలే bus service వుండటం, మిగిలిన 6 మాసాలు bus service లేకపోగా 30 మైళ్లు ప్రయాణం చేయటానికి 3,4 రోజులు పట్టటం జరుగుతోంది. రాకెట్లు ఎగురవేస్తున్న ఈ రోజులలో కూడ 30 మైళ్ల దూరాన్ని 3 రోజులు ప్రయాణంచేయవలసి వస్తున్నదంటే, అది చాల విచారకరమైన విషయమని మంత్రిగారు గ్రహించి తగిన శ్రద్ధవహించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆ ప్రాంతం ప్రజలకు విద్యాసౌకర్యాలు కూడ తక్కువగా వున్నాయి. ఈనాడు గిరిజనులలో గ్రాడ్యుయేట్సుగా తయారయ్యేవారు చాల తక్కువగా వుంటున్నారు. అక్కడ వున్నవారికి 1st Form లో చేరాలన్నా చాలా కష్టంగా వుంటున్నది. మలయప్పన్ కమిటి చెప్పినట్లు చంటిపట్ల గ్రామంలో ఒకటి, చట్టి గ్రామంలో ఒకటి హైయ్యర్ ఎలిమెంటరి స్కూల్స్ ఏర్పాటు చేసి పిల్లలకు భోజన సదుపాయాలు కలుగచేయాలని కోరుతున్నాను.

S.S.L.C., Intermediate pass అయినవారు వెంటనే ఉద్యోగాలు దొరకక పోవటం వల్ల, వారి ఇండ్లకుపోయి ఖాళీగా కూర్చునే పరిస్థితి ఏర్పడింది.

ఖాళీగా వున్నచోట్ల అప్లికేషన్ పెడితే దానికి నీవు పనికిరావని చెప్పటం, అంత కంటె పనికిమాలిన వారికి ఆ post ఇవ్వటం నేను కళ్ళారా చూశాను. రికమెండేషన్ లేకపోవటం వల్ల, వారు వెనుకబడి వుండటంవల్ల, ఏ ప్రయత్నమూ చేసుకోలేని పరిస్థితిలో వున్నారు ఇంటిదగ్గర చినిగిపోయిన చొక్కా తొడుక్కొని కూర్చుంటే 'నా కొడుకు ఇంత చదివి కూడా ఉద్యోగం చెయ్యలేకపోయాడే, అని తల్లిదండ్రులు నిస్పృహ చెందటం, బాధపడటం జరుగుతోంది. ఏదో వీరిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పటమే కాని ఏమీ ప్రయోజనంలేకుండా వుందని మనవిచేస్తున్నాను. గిరిజనులకు వ్యవసాయం కొరకు అప్పులు దొరకటంలేదు.

*(Sri P.V. Narsimha Rao in the Chair)*

ప్రజలు డబ్బు కావాలని అప్లికేషన్ పెట్టితే ఉద్యోగులు ఇవ్వటంలేదు. వారు పెట్టే అవస్థలకు ప్రజలు తట్టుకోలేకుండా వున్నారు. అందుచేత 'మాకు డబ్బు అవసరం లేదయ్యా' అని చెప్పే పరిస్థితులు కూడ కొన్నిచోట్ల వున్నాయి. అందువల్ల సూపర్‌వైజింగ్ ఆఫీసర్లు జీపులమీద ఖచ్చితంగా ప్రతిగ్రామానికి వెళ్ళి 'నీకు ఎంతడబ్బు కావాలి?' అని అడిగి అతడికిగల వ్యవసాయాన్ని బట్టి అక్కడికక్కడే డబ్బు ఇవ్వాలి. అని వ్రాసివుంటే దానిలో ఏ ఒక్క భాగాన్ని కూడా అమలుపెట్టకుండా, వారికి అప్పులు ఇవ్వకుండా బాధ పెట్టటం జరుగుతోంది. ప్రభుత్వాధికార్లు జీపులమీద ఆయాగ్రామాలకు వెళ్ళి అక్కడ రైతులు చేసుకుంటున్న వ్యవసాయమును బట్టి వాళ్ళకు ఎంతెంత డబ్బు కావలెనో అడిగి, అక్కడ డబ్బు యిచ్చివేయవలసిందిగా ఆర్డర్లు ఉన్నవి. అయితే ఆవిధముగ జరగడములేదు. అందువల్ల రైతులకు ఇచ్చే తక్కావి అప్పులు వాళ్లకు పూర్తిగ చెందడము లేదు. కొంతభాగము అధికార్లు, కరణము మునసబులు పంచుకుంటున్నారు. Agricultural loans ఇవ్వడములో కూడ ఒక్కకానిగూడ వాళ్ళకు చెందడము లేదు. అక్కడ రైతులలో influence ఉన్నవారికి తప్ప, మిగిలిన వారు కరణము మునసబులయొక్క దయాదాక్షిణ్యములకు లోబడి ఉండవలసి వచ్చిన కారణముచేత, వారికి ఇష్టమువచ్చినంత ఇవ్వడము జరుగుతున్నది. ఈ loans విషయములో రైతులది పేరు, గ్రామోద్యోగస్థులది, అధికార్లది ఊరుగా ఉన్నది. ఇంతతక్కువ సొమ్ము ఎందువల్ల యిస్తున్నారని రైతులు అడిగితే, మీ భూములకు మీపేర పట్టాలులేవు. అందువల్ల మీరు కోరినంత ఇవ్వటానికి వీలులేదని మునసబు కరణములు చెబుతున్నారట. ఇందును గురించి నిజానిజములు విచారించవలసి యున్నది. వారికి పట్టాలు లేనిమాట నిజమేననుకోండి. ఆ కారణము చేత రైతులు నమ్ముతున్నారు, కాని ఎవరెవరికి ఎంతెంత అప్పులు వ్రాస్తున్నారో విచారించవలసిన అగత్యము ఉన్నది. వారు సాగుచేసుకుంటున్న భూములను త్వరలో సర్వే, సెటిల్‌మెంట్ చేయించి, వెంటనే పట్టాలు ఇస్తేనే గాని, వాళ్ళకు ఆ

భూములమీద ఏ మాత్రము హక్కు ఉండే అవకాశముండదు. నిజానికి ఏ భూమికి ఎంత కట్టవలెనో, వారికి తెలియకుండా ఉన్నది. అందువల్ల కరణము, మునసబులు చెప్పింది శిస్తుగా కన్పిస్తున్నది. అందువల్ల వాళ్లు గట్టిగా అప్పులు అడగటానికి వీలు లేనటువంటి పరిస్థితి ఏర్పడినది. ఏజన్సీ ప్రాంతములలో నివసించే జనాభా ఇతర చోట్లకంటే చాలా తగ్గిపోతున్నది. వారి ఆర్థిక స్థితి నానాటికి తగ్గిపోతున్నది. వారికి ఆ ప్రాంతములో ఏమైనా పరిశ్రమలు కల్పించి వారికి వృత్తులు కలుగజేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. వ్యవసాయమునకు, ఆర్థిక సహాయము లేక, వేరే వృత్తులు దొరకక నానా అవస్థలు పడుతున్నారు ప్రభుత్వము వారి విషయములో తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఆ ప్రాంతములో బీడీ పరిశ్రమ నెలకొల్పటానికి, అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎన్నో అవకాశము లున్నవి. బీడీలు తయారు చేయుటకు ఆకు దొరుకుతుంది. బీడీలు తయారు చేయించి ఇతర ప్రాంతాలకు పంపించి అమ్మించవచ్చు. ఇది ఒక విధమైన వృత్తిని వారికి కలుగజేయవచ్చు. అగ్గిపుల్లలు తయారు చేయటానికి తగిన కలప అక్కడ మెండుగా దొరుకుతుంది ఇదిగూడ ఒక పరిశ్రమగా ఏర్పాటు చేయవచ్చు. ఇలాంటివి చిన్న చిన్న పరిశ్రమలు ఆ ప్రాంతములో నెలకొల్పి కొండజాతి ప్రజలకు ఆర్థికంగా తోడ్పడి వారికి జీవనోపాయములు కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక విషయము మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. భద్రాచలం తాలూకా కూనవరం గ్రామంలో High School ఇప్పటికి ఎనిమిది సంవత్సరములుగా నడపబడుతున్నది. కాని దానికి building అనేది కాలేదు. ప్రస్తుతము అక్కడ donations ను పోగుచేసి పాకలలోను, చెట్లక్రిందను ఏర్పాటు చేసుకుని ఆ స్కూలు నడుపుతున్నారు. High School కు తగిన building లేకపోవడము శోచనీయముగ ఉన్నది. విద్యార్థులు చుట్టుప్రక్కల ప్రాంతము నుండి నడిచి వస్తారు. మధ్యాహ్నము వేళ భోజనము చేయుటకు స్థలము లేదు. కొంతమంది గోదావరి ఎండాకాలములో ఎండిపోయినప్పుడు నడిచివచ్చి అక్కడ చదువుకుని సాయంత్రము ఇళ్ళకు పోతూ ఉంటారు. విద్యార్థులకు సౌకర్యములు బొత్తుగా లేవు. ప్రభుత్వము ఈ High School విషయములో శ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను.

గోదావరికి ప్రతి సంవత్సరము వరదలు రావడము మనకు తెలుసు. పల్లపు ప్రాంతములు మునిగిపోవడము, అక్కడ ప్రజలను మెరక ప్రదేశములకు చేరవేయడము మనము చూస్తున్నాము. కొంతమంది మెరక ప్రదేశాలకు వెళ్లుతున్నారు. ప్రభుత్వాధికార్లు మెరక ప్రదేశాలకు వెళ్ళేవారికి అక్కడ భూములను ఇస్తామని కూడ చెబుతున్నారు. సంతోషము. మునిగిపోయే గ్రామా

లలో కూనవరం ఒకటి, పర్ణశాల ఒకటి. ఈ రెండు గ్రామాలు మంచి రహదారి కేంద్రములు, ఆ గ్రామాలవారు మెరక ప్రదేశములకు వెళ్ళే అవకాశము లేదు. వరదనివారణ పథకములద్వారా వారు అక్కడనే ఉండే ఏర్పాటు చేయాలి

విద్యుచ్ఛక్తి కొన్ని గ్రామాలకైనా వచ్చే ఏర్పాటు చేయాల్సిన అవసరము ఉన్నది. ప్రస్తుతము భద్రాచలం, వెంకటాపురం గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఏర్పాటు చేశారు. విద్యుచ్ఛక్తి అంటే ఏమిటో తెలియనివారు ఈనాడు చూడగలుగుతున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, "మాకు కూడ సప్లయి చేయండి" అని ఆందోళన చేస్తున్నారు. వారు electricity ద్వారా వ్యవసాయము కూడ వృద్ధి చేసుకోవాలని అభిలషిస్తున్నారు. ముఖ్యంగా కూనవరం గ్రామ ప్రజలు అన్నివిధములుగా విద్యుచ్ఛక్తి విస్తరణ సందర్భములో సహకరిస్తామని అంటున్నారు. అర్జీలు, మహాజర్లు పంపుతున్నారు. కాబట్టి ప్రజల కోరికప్రకారము, సహకరిస్తామని చెబుతున్నారు గనుక, కూనవరం వగైరా గ్రామాలకు విద్యుచ్ఛక్తి వెంటనే సరఫరా చేయటానికి ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ వి. నరసింహ అప్పారావు (పాలకొండ):— అధ్యక్షమహాశయా, మన ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును నేను పూర్తిగా బలపరుస్తూ కొన్ని ముఖ్యవిషయాలను ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను. వాటిని మంత్రిగారు గమనించి తగు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. బడ్జెటును చూస్తే ఎప్పుడువేసే అంకెలుమాదిరిగావే కనబడుతున్నవి కాని, మా శ్రీకాకుళం జిల్లాలో ఒక్క పనిగూడ జరుగలేదు. రాబోవు సంవత్సరము కూడ మా జిల్లాలో పనులు జరుగుతాయన్న ఆశ కన్పించలేదు. మనకు ఎసెంబ్లీ ఏర్పడి అయిదు సంవత్సరములు అయినది. ఈ అయిదు సంవత్సరములలో ఎసెంబ్లి ఎన్నిసార్లు సమావేశమైనను ప్రతిసారి మా జిల్లాలోని ప్రాజెక్టుల గురించి కాని, అభివృద్ధి కార్యక్రమములను గురించి కాని చెబుతూనే వస్తున్నాను. ఎన్నిసార్లు చెప్పినను ఆర్థిక మంత్రులుగా ఉన్నవారు చెవిని పట్టించుకోలేదు. ఇప్పటికి ముగ్గురు ఆర్థికమంత్రులు అయినారు. మొట్టమొదట శ్రీ గోపాలరెడ్డిగారు ఉన్నప్పుడు చెప్పాను, తరువాత కళావెంకట్రావుగారు ఉన్నప్పుడు చెప్పాను; ఇప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు వచ్చారు. వీరిలో ఎవ్వరుకూడ చెవినబెట్టుకోలేదు. జిల్లాయొక్క పరిస్థితులు మారలేదు. పథకములు వేసినవి వేసినట్లుగానే ఉన్నవి. మొదట నందివాడ ప్రాజెక్టును గురించి చెబుతున్నాను. ఆ ప్రాజెక్టుపని యేమి జరగడములేదు. దానిని పూర్తి చేయటానికి యాభై లక్షలకంటె ఎక్కువ కానేకాదు. అది పూర్తిచేస్తే వేలకొలది ఎకరములు సాగుకు వస్తుందని చెప్పినను ప్రయోజనము కన్పించలేదు.

P.W.D. మంత్రిగారు ఆ ప్రాజెక్టును చూచారు. ఏవేవో నోట్సు వ్రాసుకుని వచ్చారు కాని, పని ఏమాత్రము ఇంతవరకు జరగలేదు. అది విడిచిపెట్టండి తరువాత వంశధార ప్రాజెక్టు అనేది మరొకటి ఉన్నది. అదైనా తయారుచేయిస్తారేమోనని అనుకున్నాము అక్కడ పని జరగడములేదు మేము మంత్రిగారిని అడిగితే 'రాయలసీమ' అన్నారు. తరువాత 'తెలంగాణ' అన్నారు. వారి దృష్టి మా జిల్లాపై పడినట్లు లేదు మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పటి నుంచి కూడ ఈ ప్రాజెక్టులకోసము ప్రజలు ఆందోళన చేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా మా జిల్లా సర్కారు జిల్లాలకు చిట్టచివర ఉండడము వల్లను, ఒరిస్సా రాష్ట్రమునకు సరిహద్దులో ఉండడము వల్లను మంత్రులు ఏమాత్రము శ్రద్ధ వహించరు. అసలు ఆ జిల్లా ఉన్నదా, లేదా అని ఆలోచిస్తున్నట్లు కనబడుతున్నది. కంచిలిదగ్గర ఒక స్కీము ఉన్నది దానికి 7 లక్షలు ఖర్చు చేశారు. దానిని Chief Engineer కూడ వచ్చి చూచారు. దాని పని ఆపుజేశారు. ఏ కారణముచేత అది బడ్జటులో నుంచి కొట్టివేశారో అర్థముకావడము లేదు. అడిగితే దిక్కు మొక్కు అనేది లేదు. 7 లక్షలు ఖర్చుచేసినపని అంతయు మట్టిలో కలిసిపోయింది. అది ఎందువల్ల జరిగిందో, ఎవరి తప్పువల్ల జరిగిందో, దానికి బాధ్యులు ఎవ్వరో కూడ ప్రభుత్వము విచారించలేదు. ఇంజనీరుదే తప్పు అని తేలినను, మరల ఆయననే అక్కడ వేశారు. ఒకసారి తప్పుచేసినందువల్ల 7 లక్షలు ప్రభుత్వానికి నష్టము వచ్చినను మరల ఆ ఇంజనీరునే అక్కడ వేయడము శోచనీయము. ఆ ఇంజనీరు తప్పువల్ల అది చెడిపోయిందని ప్రభుత్వానికి తెలిసినప్పటికీ కూడ మరల ఆయననే వేయడము అంటే, అర్థము కావడము లేదు. ఆయనవల్ల ప్రయోజనము లేదని Consultting Engineer శ్రీ వెంకటకృష్ణయ్యగారు వచ్చి చూచి తన రిపోర్టులో వ్రాశారు. కాని దానిని ప్రభుత్వము లెవెల్ లో hush up చేసి మరల ఆ ఇంజనీరునే వేయడము జరిగింది. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వమునకు మా జిల్లాయందు ఎంత శ్రద్ధ ఉన్నదో తెలుస్తున్నది. నేను ఈ విషయమును గురించి P.W.D. మంత్రిగారికి వ్రాశాను. Personal గా కలుసుకొని అన్నివిషయములు చెప్పాను. వారు జవాబు పంపుతాము, పంపుతాము అని చెప్పడమేకాని, ఇంతవరకు జవాబు ఇవ్వలేదు. అసలు ఈ స్కీము ఏ stage లో ఉన్నదో కూడ తెలియజేయరు. అది కట్టించకపోతేమానె, మాకు వేరుదారి చూపిస్తే బ్రతుకుతాము అని మా జిల్లా రైతులు ఎంత మొరపెట్టుకున్నప్పటికినీ, అదీ చూపించరు. వేరేచోట river form అయినది, అక్కడికి పోతాము అంటే, దానికీ కూడ దారిచూపించరు. మాకు ఏదీ అక్కరలేదు, ఒక్క నందివాడ ప్రాజెక్టును అయినా పూర్తి చేస్తే, అక్కడ వ్యవసాయము చేసుకుని బ్రతుకుతాము అని ప్రజలు గోలపెట్టుతున్నప్పటికినీ, ప్రభుత్వము ఆలోచించినట్లు లేదు, అక్కడ ఒక regulator అయినా కట్టించండి. ఇతర వాటికి

ఖర్చు చేయదలచుకున్న సొమ్ము ఈ నందివాడ ప్రాజెక్టు క్రింద ఖర్చుపెస్తే చాలు అని చెప్పినను, దానికి కూడ ప్రభుత్వము జవాబు చెప్పదు. ఎంతసేపటికీ ప్రభుత్వముయొక్క policy చూస్తే తాపట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని చెప్పుతున్న చందముగ కనబడుతున్నది ప్రజలు ఈ విధముగ ఎన్నిసార్లు చెప్పినను, మరం ఆ ఇంజనీరు వ్రాసినదే న్యాయము అని ప్రభుత్వము అంటున్నది. అక్కడ 8 అడుగల లోతు త్రవ్వారు. ఆ bridge పడిపోయింది. ఈ విషయము మంత్రిగారితో చెప్పాము. వారు వచ్చి చూస్తాము అన్నారు. కాని, రాలేదు "ఇది అంతా వద్దు మాకు ఒక్క నందివాడ ప్రాజెక్టు అయినను కట్టించండి కావలసిన డబ్బు యిస్తాము ప్రజలు ఏదోవిధముగ వ్యవసాయముచేసుకొని బ్రతుకుతారు" అని చెబితేకూడ దానికి జవాబు అనేది ప్రభుత్వమువద్దనుంచి రాలేదు. మా జిల్లాయందు ఇంతటి నిర్దయ ఎందువల్ల కలుగుతున్నదో అర్థముకాలేదు. ప్రజలు ఇన్నివిధములుగ ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నప్పటికినీ, జవాబు చెప్పకపోతే, ప్రభుత్వమునకు కొంచెమైనా ఆలోచన అనేది ఉన్నదా అని అడుగుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లా మొదట ఎట్లా ఉన్నదో ఇప్పటికినీ అదే విధముగ ఉన్నది. అక్కడ ఏలాంటి improvements జరగలేదు. కాబట్టి ప్రభుత్వము ఇకముందు అయినా కొంచెము ఆలోచించి నంది వాడ ప్రాజెక్టు విషయములో శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత Poly-technic కళాశాలలు ప్రతి జిల్లాలోను పెట్టారు. కాని మా జిల్లాలో అది కూడ ఏర్పాటు చేయలేదు. ఇతర అన్ని జిల్లాలలోను ఏదో విధమైన college ఏర్పాటు చేశారు. మా జిల్లాలో ఒక్కటైనా లేదు మా జిల్లా క్రింద అని amount మటుకు చూపిస్తారు. కాని ఒక్క దమ్మిడీ అయినా ఖర్చు చేయరు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉండగా అక్కడ తమిళులు ఆంధ్రదేశ మునకు అని పేరు పెట్టి బడ్జటులో చూపించి, ఆ డబ్బునంతా అరవ ప్రాంతము లోనే ఖర్చు చేసేవారు ఇక్కడ కూడ అదే విధముగ జరుగుతున్నది. దీనికి నేను చాలా చింతిస్తున్నాను. మా జిల్లాలో మంచి మంచి నదులు ఉన్నవి. కొండలనుంచి ఎక్కువగ నీరు ప్రవహిస్తూ ఉంటుంది. కావలసినంత భూమి ఉన్నది. వ్యవసాయ మునకు లాయకీగా ఉన్నది. ప్రభుత్వము ఆ నీరు అంతయు వృథాగా పోనివ్వ కుండా ఏదో ఒక డాములరూపములోనైన అక్కడక్కడ కట్టిస్తే, ఎంతో భూమి—వేలకు వేల ఎకరములు సాగుచేయవచ్చును. ప్రభుత్వము ఈ విషయము గుర్తిస్తా రని ఆశిస్తున్నాను.

తరువాత Palaconda Water Works Scheme ఒకటి ఉన్నది. అది ప్రారంభించి ఇప్పటికి నాలుగు సంవత్సరములు కావచ్చింది. కాని ఇంతవరకు అది పూర్తి కాలేదు. పాలకొండలో సుమారు 20 వేల జనాభా ఉన్నది. అక్కడ మంచి నీటి సదుపాయములేదు. అక్కడ అంతటికీ ఒకటే tank ఉన్నది. ప్రజలు ఆ నీటినే

పాడుకోవాలి. Chief Minister సంజీవరెడ్డిగారువచ్చి చూచారు. వారు అక్కడికి వచ్చి చూచినప్పుడిల్లా ఆ water works పూర్తి చేయిస్తామని వాగ్దానము చేస్తూ వచ్చారు. అదైనా వస్తేచాలు, గాలి, నీరు ఉంటే ఒక విధముగ బ్రతుకుతాము అని ప్రజలు ఆశించారు అది కూడ వస్తున్నట్లు కనబడదు. అది అయినా పూర్తి చేస్తారని ఆశిస్తున్నాము.

నిన్న ఈ దినము గౌ॥ సభ్యులు పార్టీలను గురించి మాట్లాడారు. వారు చెప్పినవి అన్నీ విన్నాను. నాకు ఒక్క విషయము మాత్రము మనవి చేయవలెనని ఉన్నది. మన దేశములో ఒక్క కాంగ్రెసు పార్టీతప్ప మరి ఏ ఇతర పార్టీ కూడ పైకి రాలేదని అంటున్నాను. కమ్యూనిస్టుపార్టీ కూడ ఏదో విధముగ పైకి రావాలని ఉద్దేశిస్తున్నట్లు ఉన్నది. అదిమాత్రము ఎన్నటికీ పైకి రాదు; రానివ్వము. అని మాత్రము ఘంటాపథముగ చెబుతున్నాను. నమ్మండి; challenge చేసి కూడ చెబుతున్నాను. అధ్యక్షులవారు నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు వారికి నా అభివందనములు తెలుపుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జటును నేను నా హృదయ పూర్వకముగ బలపరుస్తూ, కొన్ని ముఖ్యమైన విషయములు వారి దృష్టికి తేవలసినవి ఉన్నవి గనుక తెస్తున్నాను. మనము ఆర్థికంగా మన రాబడిని హెచ్చు చేసుకుంటున్నప్పటికినీ, అనేక అభివృద్ధి కార్యక్రమములు రాష్ట్రములో పెంపొందింప జేసుకుంటున్నాము. ప్రభుత్వము ఏలాంటి కార్యక్రమములు జరపలేదు అని చెప్పటానికి Opposition party వారికి గాని, మరి ఏ ఇతర పార్టీ వారికిగాని వీలులేదు. మనము ఏఏ కార్యక్రమములు సాధించుకుంటున్నామో, Electricity అయితేనేమి, irrigation అయితేనేమి, తదితర స్కీములు అయితేనేమి వారికి తెలియక పోలేదు. వారు విమర్శలు చేస్తున్నారంటే, అది ఒప్పుకోటానికి అవకాశములేదు కాని ఒక్క విషయములో మాత్రము ఒప్పుకోవచ్చు. వారు చేసే విమర్శలలో ప్రభుత్వ డిపార్టుమెంట్సులో ప్రజలు పంపుకున్న కాగితములకు త్వరలో జవాబులు రావడము లేదు అన్నది ఒకటి ఒప్పుకోవచ్చు. ప్రభుత్వ డిపార్టుమెంట్సులో paper disposals విషయములో ఆలస్యములు జరుగుతున్న మాట నిజమే. ఈ విషయమును గురించి ప్రజలలో ఆందోళన, నిరాశ, నిస్పృహ కలుగుతున్నదన్న మాట నిజమే. కొంతవరకు ఒప్పుకుంటాను. కాని ఆ విషయమును గురించి కమ్యూనిస్టుపార్టీవారు మాట్లాడేది చూస్తే గోరింతలు కొండంతలుగ చేసి మాట్లాడుతున్నారే కాని, నిజానికి వారు చెప్పినంతగా నాకేమి కనబడడములేదు. మనము ఈనాడు ప్రభుత్వ యంత్రాంగములో అనేకమైనటువంటి reforms ను ప్రవేశ పెట్టుకుంటున్నాము.

కాని మనం ఇంతవరకు పరిపాలనా యంత్రాంగాన్ని చక్కబెట్టలేక పోతున్నాము బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలములో, వారి సామ్రాజ్యతత్వం శాశ్వతంగా ఉండడానికి అనుకూలంగా ఏర్పాటు చేయబడినటువంటి ఈ పరిపాలనా వ్యవస్థను మనం మార్చి, దానిని సరియైన కట్టుదిట్టములలో ఇంకను పెట్టలేకుండా ఉన్నాము. ఈ పరిపాలనా విధానములో ఒక revolutionary reform మనం తీసుకొని రానంతవరకు దేశంలో మనం ఏ కార్యక్రమం చేసినా, ప్రజలను సంతృప్తి పరచలేమని మాత్రం నేను మనవిచేస్తున్నాను. మనం ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకొన్నా, ఎన్ని ఘనకార్యాలు చేసినా, దానివలన ప్రజలు సంతృప్తి పడరు. వాటిని గురించి ప్రజలు విమర్శించరు. కాని, ఆఫీసులలో వ్యవహారం చూస్తే, ఏ కాగితము ఇచ్చినా, అది ఏమైందో, దానిపైన ఏమి చర్య తీసుకోబడిందో తెలియనటువంటి పరిస్థితి ఇప్పుడు ఉన్నది. తరువాత లంచగొండి తనం కూడా చాలా కనిపిస్తున్నది. మొన్న ముఖ్యమంత్రిగారితో ఈ లంచగొండి తనం గురించి చెప్పితే, ఏదైనా ఉంటే వెంటనే తెలియజేయమని చెప్పారు. కాని అది తెలియజేయవలసిన విషయము కాదు, తెలియజేయ గల అవకాశాలు కూడా లేవని మనవిచేస్తున్నాను. మన సాంఘిక వ్యవస్థలోనే లంచగొండి తనం ఉన్నది. దానికి కారణం ఈ పరిపాలనా విధానమే... ఈ పరిపాలనా విధానాన్ని సక్రమంగా మార్చనన్నాళ్లు ఎవరు కూడా ఈ లంచగొండితనాన్ని అరికట్టలేరని నేను మనవిచేస్తున్నాను. అందుచేత దీనికొక సంస్కరణ మనం తీసుకురావాలి. దీనికి ఒకటి, రెండు కోట్లు రూపాయలు ఖర్చు అయినా పరవాలేదు. ఈ మధ్యనే కొందరు ఇంగ్లాండ్ మిత్రులు, అమెరికన్ మిత్రులు చెప్పారు. వారి దేశాలలో, ఏదైనా ఒక కాగితము ఒక ఆఫీసులో ఇచ్చినప్పుడు, 2,3 గంటలలో దానికి జవాబు వస్తుందని చెప్పారు. ఆ విధంగా ఇక్కడ రాకపోవడానికి కారణం ఏమి ? ఆరు మాసాలైనా, ఎనిమిది మాసాలైనా, సంవత్సరమైనా జవాబురాని పరిస్థితులు ఎందుకు ఇక్కడ ఉండాలి ? రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను, తాలూకా స్థాయిలోను పరిస్థితులు అదేవిధంగా ఉన్నాయి. అందువల్ల ఈ విధానంలో ఏ విధంగా ఒక reform తీసుకొని రాగలము; దీనికి ఎటువంటి కట్టుదిట్టములు తీసుకురావాలి; అనే విషయం మనం ముఖ్యంగా ఆలోచించి సరియైన మార్పు తీసుకొని రావలెనని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, బడ్జెట్ విషయం మాట్లాడవలసి వచ్చినప్పుడు, నేను ఇప్పటికి పది బడ్జెట్లపైన మాట్లాడాను. కాని ముఖ్యంగా ఒకటే చూస్తున్నాను. బడ్జెట్‌లో ఖర్చు విభజన సరిగా ఉండడం లేదు. బడ్జెట్‌లో ఖర్చు రెండు భాగాలుగా చేసుకోవాలి— "haves and have nots" అని. నేను చెప్పునది ఒక జిల్లా అభివృద్ధి అవుతున్నది, ఇంకో జిల్లా అభివృద్ధి కాలేదు అనే విషయం కాదు. అది కాదు

complaint, ప్రతి ప్రాంతములో కూడా అవసరమైన కార్యక్రమాలు కొన్ని ఉంటాయి, తరువాత 1,2 సంవత్సరాలు చేయకపోయినా ఫరవాలేదు అనే కార్యక్రమాలు కూడా ఉంటాయి కనుక వాటిని సరిదిద్దుకొని బడ్జెట్‌లో హెచ్చు మొత్తములు వెనుకబడినటువంటి ప్రాంతములకు, వెంటనే అవసరమైనటువంటి కార్యక్రమాలకు కేటాయించాలి. Medical విషయం చూస్తాము, నేను ముందుగానే లెక్కలు వేశాను Medical విషయంలో 4 కోట్లు మొత్తం కేటాయిస్తే, పల్లెలలో అందుకుగాను 35 లేక 40 లక్షలు మాత్రమే ఖర్చుపెడుతున్నాము. పట్టణాలలో వైద్య సౌకర్యాలు చేసుకోవలసిందే, కాదనను. కాని పల్లెప్రాంతాలలో ఆరోగ్య విషయంలోను, వైద్యసహాయం విషయంలోను ఎంతవరకు పరిస్థితులు అభివృద్ధి పరుస్తున్నామని చూచుకొంటె చాలా నిరుత్సాహకరంగా ఉందని చెప్పవలసి యుంటుంది. నూటికి 25 రూపాయలు ఈ medical, health గురించి ఖర్చుపెట్టవలసి యుంటుందని మంత్రిగారు చెప్పడంలో సబబు ఉంది. ఆ విధంగా మనం డబ్బు కేటాయించవలసిన అవసరం ఉన్నది. పల్లెలను అభివృద్ధి చేస్తామని మనం ఈనాడు అనుకొంటున్నామేగాని, పట్టణాల అభివృద్ధికే ఎక్కువ మనం, తెలిసో, తెలియకనో తోడ్పడం జరుగుతున్నది. అభివృద్ధి అయిన పట్టణాలే ఇంకా ఎక్కువ అభివృద్ధి అవుతున్నాయి. కాని పల్లెలలో మనం వెంటనే చేసుకోవాలని అనుకొంటున్న సౌకర్యాలు సాధించింది చాలా తక్కువ అందుచేతను, కనీసం 1,2 ఏళ్ళయినాసరే, మనకు వచ్చిన ఆదాయాన్ని అంతనూ పల్లెలలో ఖర్చుపెట్టవలసిన అవసరం ఉన్నది.

తరువాత మా జిల్లాలో ముఖ్యంగా రోడ్ల విషయం గురించి మనవిచేయ దలచినాను. మా జిల్లాలో famine roads దాదాపు 40 మైళ్ళవరకు ఉన్నాయి. Estates roads 50 మైళ్ళవరకు ఉంటాయి. ఎన్ని సంవత్సరముల క్రిందటనో అప్పటి జమీందార్లుగాని, ప్రభుత్వంగాని లేనటువంటి ఆ రోడ్లను ఈనాటివరకు అశ్రద్ధచేసి విడిచిపెట్టడంవల్ల చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. వాటిని మరమ్మతు చేయడంలో ఎంత ఆలస్యముచేస్తే అంత హెచ్చు డబ్బు ఖర్చుపెట్టవలసి యుంటుంది అనే విషయం మరచిపోకూడదు. కనుక కొన్ని వేల్లో, కొన్ని లక్షలో ఖర్చుపెట్టి, ముందు ఈ పాతరోడ్లను చక్కబెట్టుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

*ఆర్థికశాఖమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి):— గౌరవనీయ సభ్యులు బడ్జెట్ ప్రసంగాన్ని చూచారో లేదో అనుకొంటాను. Famine roads కు గాను, ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో ఎంత మొత్తం ఇచ్చామో కొంచెం గమనించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్:- నేను దానికి అభినందనలు అర్పిస్తున్నాను కాని, కేవలం బడ్జెట్‌లో అలాట్‌మెంట్ ఉండడంతో సరిపోదు. క్రిందటి సంవత్సరం కూడా దీనికి బడ్జెట్ మెంట్ అలాట్‌మెంటు ఉండినది. కాని ఏమీ పనిజరగలేదు. శ్రీకాకుళం జిల్లాలో famine roads, estates roads సుమారు 80 మైళ్లు ఉన్నాయి. వీటిని గురించి 2,3 సంవత్సరాలుగా బడ్జెట్ ఉపన్యాసాలలో చెబుతూనే ఉన్నాము. వాటిని మరమ్మతు చేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది కనుక వాటిని ఏదో జిల్లా పరిషత్తుకు అప్పజెప్పడంగాని, పంచాయితీ సమితులకు అప్పజెప్పడం గాని కాకుండా వాటి మరమ్మతు విషయం Highways Department కు అప్ప జెప్పి, వెంటనే వాటిని బాగుచేయవలసిందని నేను మనవిచేస్తున్నాను

తరువాత వంశధారపైన barrage కట్టడానికి ఏర్పాటుచేసి నందుకు ఆంధ్రప్రభుత్వానికి నేను అభినందలు అర్పిస్తున్నాను. ఈ పని ఎన్నో సంవత్సరములు ఆలస్యమైపోయినది. అయినప్పటికినీ, ఇప్పుడైనా దానికి పూను కొన్నందుకు చాలా సంతోషము. దానికిగాను కొంత సొమ్ము allot చేసినందుకు, ఆర్థిక శాఖామాత్యులకు, ప్రభుత్వానికి కూడా అభినందనలు అర్పిస్తున్నాను.

ఇంతకు ముందు చెప్పిన విషయమే మరొకసారి నేను మనవిచేస్తున్నాను, ఎన్నో కార్యక్రమాలు ఈ జిల్లాలో చేస్తున్నారని గాని, ఆ జిల్లాలో చేస్తున్నారని గాని కాదు. నాకు అటువంటి అభిప్రాయమేమీ లేదు కాని, పరిపాలనా వ్యవ స్థను అభివృద్ధి చేయడానికి మార్గాలను ఆలోచించి, దానిలో ఎంత వేగంగా reform తీసుకొని రావడానికి అవకాశమున్నదో అంత వేగంగా తీసుకొని వస్తే, దేశానికి, మనకు, అందరకు శ్రేయస్కరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను

తరువాత ఇంకొక్క విషయం గురించి చెప్పదలచుకొన్నాను. నిన్న సుందరయ్య గారు కాంగ్రెసు ప్రభుత్వం పైన చాలా ఆరోపణ చేశారు. నేను ఈవేళ సుందరయ్య గారికి ఒక మాట గట్టిగా చెప్పుతున్నాను. కమ్యూనిస్టులను అణచిపెట్టాలని గాని, కమ్యూనిస్టులపై తమఅధికారాన్ని వినియో గించుకోవాలని గాని కాంగ్రెసుకు ఉద్దేశమే ఉంటే, 1942 లోనే, కమ్యూనిస్టులు అనాడు దేశానికి చేసిన ద్రోహానికి అనాడే కమ్యూనిస్టుపార్టీని ban చేసి ఉండేది. కనుక కాంగ్రెస్ యొక్క ఉద్దేశం అది కాదని నేను మనవి చేస్తున్నాను. ఎవరో ఎక్కడో ఇచ్చినటువంటి ఉపన్యాసాన్ని దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెసు తన పోలీసును, బందోబస్తును ఉపయోగించుకొని కమ్యూనిస్టులను అణచి వేయడానికి ప్రయత్నిస్తున్నదని, బీదల ఎక్కడఉంటే అక్కటి కమ్యూనిస్టుపార్టీ ఉండి తీరుతుం దని సుందరయ్య గారు అంటున్నారు, నేను ఒకే మాట చెప్పుతున్నాను. అటు రాయలసీమలో గాని, ఇటు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో గాని వెనుక

బడిన ప్రాంతాలలో ప్రజలు బీదతనముతో కృంగి కృశించి పోతున్నప్పటికి ఆ ప్రాంతాలలో కమ్యూనిస్టులకు తావులేదని మాత్రం సుందరయ్యగారికి మనవి చేస్తున్నాను. ఎక్కడైతే ప్రజలు కమ్యూనిస్టుల యొక్క మాటలు నమ్ముతారో అక్కడ, వారికి పలుకుబడి ఉండవచ్చును. ఏనాడైనా ఈ కమ్యూనిస్టులు భారతీయులేనని, వారి మనసత్వములో మార్పువచ్చి, వారందరికీ ప్రజాస్వామ్యముపట్ల నమ్మకము కలిగి, ప్రజాస్వామ్య శక్తులతో కలుస్తారనే విశ్వాసముతో కాంగ్రెసు ప్రభుత్వము ప్రోత్సహిస్తూ వస్తున్నది గాని, ఈ రాష్ట్రములోనే కాదు భారత దేశములో ఎక్కడా కూడ కాంగ్రెసు తమ అధికారాన్ని వినియోగించి కమ్యూనిస్టులను అణచుటలేదని సుందరయ్య గారికి మనవి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్):-అధ్యక్షా. ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసములో, ప్రధానంగా ప్రభుత్వం ఈ సంవత్సరం అమలుపరచబోయే విషయాలు చూస్తే, పేదప్రజలకు సంబంధించినంతవరకు ఏమీ చేయలేమనే విధంగా నిస్పృహతో చెప్పారు. ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి వాటిని ఏవిధంగా అదుపులో పెట్టవలెననేది ప్రధానమైన సమస్య. 1959 సం. లో ఆంధ్రప్రదేశ్ లోనేకాదు, దేశం మొత్తంమీద పంటలు బాగా పండినాయని మంత్రిగారు చెప్పారు. కాని 1959 మే నుండి ధరలు ఆకాశాన్ని చూడడం ప్రారంభించినవని కూడ చెప్పారు. కాని ఆ ధరలను అదుపులో పెట్టుటకు ప్రభుత్వము ఏవిధమైన చర్యలు తీసుకోనలేదు. చౌకడిపోలు పెట్టి ప్రజలకు ఆహారధాన్యాలు అందించుటకు కూడ తగిన కృషి చేయలేదు. ఇతర రాష్ట్రములలో ధరలు పెరిగినప్పుడు, అక్కడ కేంద్ర ప్రభుత్వ సహాయంతో చౌకడిపోలు తెరచి ప్రజలకు ఆహారధాన్యాలు సప్లయిచేసినారు ఆవిధంగా మన రాష్ట్రములో కనీసం, ధరలు విపరీతంగా ఉన్న సెంటర్సులోనైనా చౌకడిపోలు పెట్టించి పేదప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు ఆహార ధాన్యాలు అందజేస్తామనిగాని అటువంటి ఏర్పాట్లు చేస్తున్నామనిగాని ఈ బడ్జెటు ఉపన్యాసములో ఎక్కడా చెప్పలేదు. గత రెండు మూడు సంవత్సరాలలో ప్రభుత్వం అవలంబించిన విధానంచూస్తే ఆహారధాన్యాలు ధరలు కంట్రోలుచేసి పేదప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు అందించుటలో పూర్తిగా విఫలమైనట్లు కనబడుతోంది. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మాండమైన ఆందోళన జరిగి, ప్రజలు పోలీసు కాల్పులకు గురిఅయితే, చివరకు ఈ జంటనగరములలో మాత్రతం సిటీ కార్పొరేషన్ వారు బాధ్యత తీసుకొంటే కొన్ని చౌకడిపోలు తెరచి ధాన్యం సప్లయి చేయబడుతోంది. చౌకడిపోలు ఏర్పాటు చేస్తే సగం డబ్బు సబ్సిడీగా యిస్తామని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పారు. ఆవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడ సబ్సిడీ తీసుకొని చౌకడిపోలు

పెట్టుబడి కృషిచేయకపోగా, మన రాష్ట్రానికి వేరే ఆహారోత్పాదనం కావాలని, దానిని పెద్ద సమస్యగా చేసి, దానివల్ల ఆహారసమస్య పరిష్కారం అవుతుందని చెప్పడం తప్ప ఏమీ చేయుటలేదు. మధ్యప్రదేశ్ నుంచి 25 వేల టన్నులు మనకు వస్తాయని ఆహారశాఖ మంత్రిగారు చెప్పారు ఇక్కడ ధాన్యం తక్కువైనందున తెప్పిస్తున్నారా? చౌకగా దొరుకుతున్నదని తెప్పిస్తున్నారా? తెలియుటలేదు ఈ రాష్ట్రంలో అవసరాలకు కావలసిన ధాన్యం సేకరించి సప్లయి చేయలేకపోతున్నందున, ఆహార సమస్యను పరిష్కారం చేయుటలో మన ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు కనబడుతోంది

దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుతోందని అన్నారు కాని పనిలేని వారికి పనిపాటలు కల్పించుటలో చెప్పుకోతగిన అభివృద్ధి కనిపించుట లేదని కూడ చెప్పారు దేశంలో ప్రబలుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకొంటామని మంత్రిగారు చెప్పలేకపోయినారు. ఒక ప్రక్కన ప్రణాళికలు అమలు జరుగుచున్నవి ఉత్పత్తి పెరుగుచున్నది—అంటే దీని లక్ష్యము ఏమిటి? నిరుద్యోగము తొలగించి ప్రజల ఆదాయము పెంచుటకు కాదా? ఈ ప్రభుత్వ విధానము చూస్తే ఆ లక్ష్యముఉన్నట్లు కనపడదు. కేవలము తమపార్టీలోని ఏ కొద్దిమంది తమ ముఠావారికో ఈ ఆదాయాలు కట్టబెట్టడానికి లక్ష్యము ఉన్నది తప్ప దేశ వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు అమలుపెట్టుటకు ఏమీ శ్రద్ధ వహించుట లేదని ఈ ప్రభుత్వ విధానము ఆచరణలో చూస్తే తెలుస్తోంది ఉదాహరణకు ఖాదీబోర్డు సంగతి చూస్తే తెలుస్తుంది అందులో అందరినీ తమ గ్రూపుకు చెందిన వారినే వేసుకొన్నారు ఉద్యోగస్థులను వేసుకొనుటకు దానికి ఎటువంటి సర్వీసు కమీషను లేదు వారి ఇష్టము వచ్చినవారికి ఉద్యోగాలు యిస్తున్నారు ఇదేనా పార్లమెంటరీ డెమాక్రసీ? తమ పార్టీవారికే అన్ని పదవులు, ఉద్యోగాలు, అనేది ప్రత్యక్షంగా కనపడుతోంది. ఆ విధంగా ఒక్క ఖాదీబోర్డు విషయమే కాదు; అనేక సందర్భాలలో జరుగుతోంది. ఉద్యోగ నియామక కమిటీలు అని రాష్ట్ర వ్యాప్తంగా 20 జిల్లాలలో పరిషత్తులకు సంబంధించి వేశారు. ఈ కమిటీలో పరిషత్తు అధ్యక్షులు ఉన్నారు. అసలు ఈ పరిషత్తు అధ్యక్షులు ఏవిధంగా ఎన్నుకోబడి వచ్చినదీ అందరికీ తెలుసు. ఇక్కడ నుంచి రాజ్యసభ మెంబర్సును కూడ తీసుకువెళ్ళి వారి పార్టీవారే వచ్చేట్లు ఏర్పాట్లు చేసుకొన్నారు. ఆ కమిటీలో కలెక్టరు కూడ ఒక సభ్యుడు. ఇక మూడవ మెంబరును వారి ముఠాకు చెందినవారినే వేసుకొన్నారు. మా జిల్లాలో వెంకటస్వామి రెడ్డి, M.L.A. గారిని నియమించారు. ఈవిధముగా ప్రతి జిల్లాలోను వారి గ్రూపుకు చెందినవారినే నియమించారు. ఇక్కడ చెప్పే కబుర్లు చూస్తే వికేంద్రీకరణముచేసి అధికారాలన్నీ ప్రజలకు యిచ్చామని చెబుతున్నారు. ఏ గ్రామంలోకి వెళ్ళినా ప్రజలు చెప్పుకొంటున్నారు.

ఈ వికేంద్రీకరణ విధానంలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా ప్రవర్తించిందని ఏ 10% ప్రజల చేతనైనా చెప్పించగలరా అని ఛాలెంజ్ చేసి అడుగుతున్నాను. ఎవరిని అడిగినా ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించినదనే చెబుతున్నారు. ఎవరైతే వారి పార్టీలో ప్రధాన పాత్ర తీసుకొని, ప్రత్యేకంగా వారి మురా రాజకీయాలలో, పనిచేస్తారో, అటువంటి వారినే మూడవ మెంబరుగా ప్రతి జిల్లాలోను ఆ కమిటీలలో నియమించారని ఋజువు చేయవచ్చును. విద్యార్హత గమనించి గాని ఏ పార్టీ పాలిటిక్సుతో సంబంధం లేనివారిని గాని వేయలేదు. ఇదివరకు రూల్సులో, ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించుటకు వీలుండేది కాదు. ఎంత పక్షపాతంగా వ్యవహరించాలన్నా రూల్సు అడ్డము వచ్చేవి ఇప్పుడు అటువంటి అడ్డములేకుండా ఈ ఏర్పాట్లు చేశారని ఆచరణలో చూస్తే తెలుస్తోంది అన్ని సహకార సంఘాలు డెవలప్ చేయాలన్నారు. అందులో నియమించిన వారిని చూస్తే...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— కమ్యూనిస్టుపార్టీకి సభ్యత్వము యిస్తేనే డీసెంట్రలైజేషన్ అవుతుంది అనే అభిప్రాయం శంకరయ్యగారికి ఉంటే, దానిని ఎంత తొందరగా తొలగించుకుంటే అంత మంచిది

శ్రీ జి. ఎల్లమందారెడ్డి :— కాంగ్రెసువారు అయితేనే డీసెంట్రలైజేషన్, అనే భావం మంత్రిగారు తొలగించుకొనుట ఉత్తమము

శ్రీ బి. శంకరయ్య :— నేను చెప్పినదానిలో ఎక్కడా కమ్యూనిస్టుపార్టీకి సభ్యత్వం యివ్వలేదు అని చెప్పలేదు. అందువల్ల మంత్రిగారు ఆ రిమార్కు చేయుట అన్యాయం. ఇంకా ఏ పార్టీవారి కైనా యిచ్చారా? లేక ఏ పార్టీకి సంబంధం లేనివారి కైనా యిచ్చారా? — అని అడుగుతున్నాను. లేక అన్ని పార్టీలవారికి యిచ్చారా? ఇప్పుడే లక్ష్మణదాసుగారు చెప్పారు – "మాది అచ్చం పార్లమెంటరీ డెమాక్రసీ" అని చెప్పారు. అటువంటి పార్లమెంటరీ డెమాక్రసీలో ఒక్క కాంగ్రెసుపార్టీ సభ్యులేనా ఉండేది? కాంగ్రెసుపార్టీకేనా ఓట్లు వచ్చింది? ఇంకే పార్టీవారినైనా ఒకరిని నియమించినట్లు చెప్పగలరా? సహకార సంఘాలకు Advisory Committees ను ఏర్పాటు చేశారు. సహకారాన్ని అభివృద్ధి చేయాలని, రెండో ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి ప్రతి గ్రామంలోను సహకార సంఘం ఉండాలని, అన్ని పనులు సహకార సంఘాల ద్వారా జరగాలని Advisory Committee లను పెట్టారు. Advisory Committee లో ఎవరిని వేశారు? ప్రతి పక్షాలను, యితరులను అందరిని ఈ కమిటీలలో వేశారా? అంటే లేదు. ఎరువుల పంపకానికి ఈ సంఘాల్లు చాల తోడ్పడ్డాయి అన్నారు. ఈ ఎరువుల పంపకం యిదివరకు సహకార సంఘాల క్రింద లేకుండా వ్యాపారస్థుల క్రిందఉండే

ఉన్నుడు, యూరియా గాని, సల్ఫేట్ గాని బస్తా 5 రూపాయలు black market లో అమ్మితే "అబ్బా, 5 రూపాయలు, 10 రూపాయలు black market లో అమ్ముతోంది" అనేవారు. ఇప్పుడు ఈ విషయంలో సహకార సంఘాలకు ప్రాధాన్యం యిచ్చిన తరువాత బస్తా 20 రూపాయలు 25 రూపాయలు black market లో అమ్మడం జరుగుతూ ఉన్నది. ఇది మంత్రిగారికి తెలియదా? మంత్రిగారి జిల్లాలోని ఒంగోలు నుండి తీసుకువచ్చి నెల్లూరులో, నెల్లూరునుంచి తీసుకు వచ్చి ఒంగోలులో ఈ విధంగా 25, 25 రూపాయలకు అమ్మడం జరుగుతోంది అక్కడ ఏ రైతును అడిగినప్పటికీ ఈ విషయం చెపుతాడు. ఈ విధంగా ఎందుకు జరిగింది. నెల్లూరు జిల్లాలో 22 సొసైటీలకు యిచ్చామని మొన్న Statement యిచ్చారు. ఎందువల్ల 22 సొసైటీలకు యిచ్చారు? నెల్లూరు జిల్లాలో దాదాపు 1000 సొసైటీలు ఉన్నాయి. Apply చేసి యివ్వకుండా ఉన్నవి ఎన్ని అంటే రెండు అని చెప్పారు. అది కూడ వాస్తవం కాదు. Department వాళ్ళకు apply చేసి పైదాక తీసుకువచ్చాము కాబట్టి ఆ రెండు సొసైటీలకు సంబంధించి చెప్పారు. Apply చేసి దగ్గరకువచ్చి అడిగి "యివ్వము" అని చెప్పించుకుని తిరిగిపోయి నటువంటివి చాల ఉన్నాయి. ప్రతి గ్రామంలో సహకార సంఘాన్ని కేంద్రంగా నిర్ణయించి అక్కడ ఎరువులు అమ్మినట్లయితే black market ఒకసారి చేయగలుగుతాడు, రెండుసార్లు చేయగలుగుతాడు. మూడవసారి చేస్తే జనం ఊరుకోరు. Co-operative Marketing Society లో ఎవరెవరికి ఎంత కోటా యివ్వాలో నిర్ణయించేందుకు adhoc committee లను వేశారు. అందులో అంతా nominate చేయబడినవాళ్ళే. ఇదే గాక సప్లయిదారుకు కూడ ప్రిన్సిపల్ సప్లయిదార్ దగ్గరనుంచి సిఫార్సు తీసుకువస్తేనే licence యిస్తామని ప్రభుత్వం వారు అంటున్నారు. పంచాయితీసమితిలో ఓటు యిస్తామనో, పరిషత్‌లో ఓటు యిస్తామనో చెప్పి 100 బస్తాలు ఒంగోలులో బస్తా 38 రూపాయలు, అమ్మవలసింది 60 రూపాయలకు అమ్మడం జరుగుతూ ఉన్నది. ఈ విధంగా ప్రభుత్వ యాజమాన్యం క్రింద జరిగేటటువంటివి కూడ సక్రమంగా జరగడం లేదు. Wholesale ఉండగా retail గా కూడ యివ్వడం జరుగుతున్నది "ఇదేమిటి" అని ప్రజలు అడగడానికి కూడ వీలులేనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఇంకా కొన్ని ముఖ్యమైన విషయాలు మంత్రిగారు తీసుకురాకుండా దాటేశారు. భూసంస్కరణలు 1959 డిసెంబరుకు పూర్తి కావాలని Planning Commission, కేంద్రప్రభుత్వము అంతా చెప్పారు. దాని విషయం ఏమైనది? ఎంతవరకు జరిగింది? ఇప్పుడు ఒక బిల్లు Select Committee ముందు ఉన్నది. 1959 డిసెంబరు అయిపోయింది. ఈ లోపల వచ్చినటువంటి సమస్యలు అనేకం ఉన్నాయి. Lanka lands లో మూడవ భాగం పశువుల పచ్చిక కొరకు కావా

లని వేలం పెడుతున్నారు దానిలో పశువులను మేపుతున్నారా ? అంటే లేదు. పెద్ద పెద్ద భూస్వాములు ఆ భూమిని lease కు తీసుకుని సాగుచేస్తున్నారు. అవి పేదలకు, హరిజనులకు, సొసైటీలకు యివ్వవలసిన భూములు. ఇప్పుడు క్రొత్తగా వచ్చినటువంటి G.O. బంజరు భూములలో సాగుచేసుకొంటున్న వాళ్ళను తొలగించ డానికి తోడ్పడుతుంది. ఇదివరకు సాగుచేసుకున్నటువంటి వాటిని విచారించి temporary permission అయినా యివ్వవచ్చునని మొదటి G.O. లో ఉంటే దీంట్లో అట్లా యివ్వడానికి వీలులేకుండా ఆ భూముల నుంచి సాగుచేసుకుంటున్న వారిని evict చేయాలని ఉన్నది. ఇది ఎక్కువగా పెనాల్టీలు వేయడానికి, ఒక్కసారిగా అందరినీ తొలగించడానికి తోడ్పడుతుంది.

*Sri H Ramalinga Reddy (Alur)* :—Sir, the budget proposals placed before us for 1960-61 are prepared from a practical point of view and there is a satisfaction from all sides and it is gratifying to note that we have been progressing in all fields on democratic lines and this is quite evident also from the fact that most of the members belonging to other parties have now joined the Congress Party.

An attempt has been made in this budget to develop the industries in the State, but a definite and thorough examination of the policy is necessary. We all know that many people belonging to villages are migrating to towns and consequently the towns are being congested gradually. So there is a very great necessity to start industries in the villages now. Marketing Societies are thinking of starting Societies in towns, but it must be insisted that such industries like cotton ginning factory or expellers for crushing groundnuts and cotton seeds should be started in villages only, because there are facilities in the villages in view of the fact that electric power is available in many villages. So advantage may be taken of electric power being available and industries should be started in villages. This will go a long way in solving unemployment problem. Unemployment problem is solved to some extent and at least thousands of people are employed. Yesterday Mr. Sundarayya was telling us that unemployment has increased. We should not forget the fact that thousands are being employed every year. I am not saying that there

is no unemployment at all but I want to tell you that there is an increase in the matter of employment Industries which are suitable to the areas should be started, bearing in mind the raw material available in such parts. This may be thoroughly examined. Any way, before starting such industries, there is a necessity to increase the agricultural output also. To start and improve agriculture, we have got to start Demonstration Farms all over the country. There Demonstration Farms should not be started on commercial basis. They must be in a position to appeal to the realities to the ryots in the area, and they must be in a position to represent the state of affairs by the middle-class people. It should appeal to the imagination of the peasants.

The next point I would like to mention is that there must be pursuasion by the Agriculture Department to induce well-to-do who are also invariably intelligent and rich farmers to start their farms on scientific lines to serve as models. If such farms are established in every village, we will be doing good service to the country and such propoganda will achieve spectacular results. There is a desire to progress on the part of the well-to-do farmers in the village, but they do not know the correct way of going about the business and that must be done by the Agriculture Department, and if that is done, we can increase agricultural production. At the same time, I would like to mention that for 1960-61 our anticipated income from the land revenue is about 12 crores and this is a very great increase. Last year there was some harassment in the collection of land revenue because tax on commercial crops for two years was not collected and it was demanded at one time. I do not think it is proper to postpone the arrears and collect them at one time. Government must take a decision either to remit it or to collect it. There is no use of postponing and then collecting all at a time. The agriculturist will find it very hard. But I thank the Government for the relief shown in the form of remission of special assessment only for three years on commercial crops. I do not under-

stand the motive for its suspension for three years. I appeal to the Government to abolish this entirely once and for all and not to revive it after three years because this collection of special assessment has created lot of disputes between the village officers and the ryots. I know some cases where some survey numbers were not shown as growing these crops at all but the special assessment was collected on those lands. To avoid all these difficulties and harassment to the peasants, this tax should be entirely abolished. To cover the deficit on the revenue side, I can only propose that Govenment can with advantage enhance the land revenue. Instead of collecting the surcharge, special assessment and the cesses of various kinds, one lump sum in the form of land revenue may be collected. If the land revenue is increased, that can cover up the deficit on the revenue side.

I also feel that though we are getting such a huge amount under land revenue, we are not doing justice to the farmers in the matter of supplying them drinking water in rural areas. That is a long standing problem particularly in the black-cotton soil areas. Sinking of wells there, will not help us. Though this problem is there, no attempts have been made to solve it. We have been adumbrating in our plans that we are going to meet the needs of the people. This is the fundamental need of our people. We have completed the First Five Year Plan and we are coming to the close of the Second Five Year Plan, but no attempt has been made in this direction. Therefore, a detailed scheme should be submitted for supply of drinking water in rural areas. In my constituency, particularly in Alur Taluk of Kurnool district, the B.D.O. has submitted comprehensive plan to provide drinking water from the low level canal of the Tungabhadra Project. I do not know whether it has been examined at all. But no scheme has been investigated and taken up so far.

Sinking of wells has been attempted about three years ago in some villages by deep boring machines, but it has

proved a failure in this black-cotton area. A scheme was prepared for three villages and it has been sanctioned also. But till now no work has been taken up under that scheme. The hon. Finance Minister has made a public announcement that the scheme will be taken up for a group of three or four villages. But even now it has not been taken up. It is a very sorry state of affairs that even after so many years, we have not been able to redress the grievances of the rural people in this respect. When we are able to spend lakhs of rupees over buildings like National theatre or some other construction like a Stadium in Fateh Maidan, I do not know at what stretch of imagination we can delay the redressal of the fundamental needs of our people. I am sorry we are unable to meet the fundamental needs of our people.

Sales tax is another item from which our income in 1960-61 is estimated to be about Rs. 10 crores. Last year there has been an increase in collection of sales-tax. But I may submit that there has been lot of harassment of the assessees and illegal collections also some times. I have learnt that instructions have been issued from above to the assessing authorities to collect the tax and increase the tax. The discretionary power that is given to the assessing authorities has been exercised always against the assessess and not in favour of them at any time; for example, on some technical mistakes like not submitting some form or other, the authorities have refused to give the rebate to the assessees to which they are entitled. They have completely forgotten to do justice and equity in these matters. They should be guided more by the spirit of the law and not by the letter of the law. This principle is not being adhered to. At this rate, I may submit, the State will be led into endless litigation and the trade will ultimately be paralysed. In the interests of trade, I request that necessary instructions should be issued to the assessing authorities to see that equity and justice are done, and not let them go by the letter of the law. I do not mean that evasion should be encouraged and that it should not be stopped. Evasion

should certainly be prevented under any circumstance. But I know cases where there is no fault in the accounts but still simply because they have failed to furnish some form or other or to comply with some rule or the other, they have been assessed to the full, denying them the rebate to which they are entitled. That is my submission in this respect.

There is a provision for famine roads in this budget. But I feel in Alur taluk and Adoni taluk which were previously in Bellary district and which are now in Kurnool district, there are many famine roads and that district is not provided with any funds under this head. I appeal to the Government to provide necessary funds to take up those roads and to repair them.

The last thing I would like to bring to the notice of the Government is this. Yesterday, the hon. Leader of the Opposition was saying that there is no development of ayacut under the Tungabhadra Low Level Canal and that the wet ayacut is only 40,000 acres and that 59,000 acres are under dry cultivation. Out of one and a half lakhs acres of ayacut, about 40,000 acres are under wet and the rest of it is under dry-cum-wet irrigation. Wet ayacut is completely developed. If I may be permitted to say, it has exceeded the target. It has exceeded a little over 40,000 acres also. So far as the dry-cum-wet irrigation is concerned, if they get timely rain, there is no need for them to make use of the low level canal water for dry crops. The crop pattern should be changed. Then there will be no necessity to use the canal water whenever they get rains in time. There is some difficulty at present and delay in development of dry irrigation ayacut. Therefore, it will take some time for the full development of ayacut i.e. wet as well as dry-cum-wet irrigation.

Thank you, sir.

*శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ) :— అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు చెబుతున్నాను...

శ్రీ జి. అప్పారావు (అనకాపల్లి) :— On a point of information Sir. సభలో ఒక గౌరవ సభ్యురాలు వార్తాపత్రిక చదువుతున్నారు. అది చేయవచ్చునా?

డిప్యూటీ ఛైర్మన్ :— Budget కు సంబంధించిన papers చదువుకోవచ్చునని స్పీకరు గారు ఇదివరకే ఒక ruling ఇచ్చారు.

శ్రీ బి. అప్పారావు :— శ్రీమతి అమ్మన్నరాజా గారు వార్తాపత్రిక చదువుతున్నారు

డిప్యూటీ ఛైర్మన్ :— నిన్నటి బడ్జటు చర్చ గూర్చిన విషయాలు చూచుకోవచ్చు.

శ్రీమతి అమ్మన్నరాజా (అత్తిలి) :— అధ్యక్షా, నిన్న నాకు వేరే పని వుండి ముందుగా వెళ్ళిపోయాను అందువల్ల నిన్నటి speeches చదువుతున్నాను.

శ్రీ కె. సుదర్శనరావు :— ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా వ్యవసాయకంగా చాల అభివృద్ధి చెందినదనీ, రైతులు పంటలు బాగా పంటలు పండించగలుగుతున్నారనీ, ఆంధ్రప్రదేశ్ అవసరాలకే గాక ఇతర ప్రాంతాలకు కూడ తోడ్పడే స్థితిలో ఉన్నారనీ దేశమంతా ఒక నమ్మకం ఉన్నది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడ గుర్తిస్తున్నది. వారిలో కూడ ఆంధ్ర రైతులంటే బాగా పంటలు పండించ గలిగినవారనే భావం ఉన్నది అయితే, మన రాష్ట్రాన్ని వ్యవసాయకంగా ముందుకు తీసుకుపోతున్నంత మాత్రంచేత అన్ని విధాలా అభివృద్ధి గాంచడానికి పని జరుగుతున్నట్లు కాదు. ఎంత ఎక్కువగా వ్యవసాయంలో ముందుకు పోతున్నామో, అంత ఎక్కువగానే పరిశ్రమల విషయంలో కూడ త్వరితగతిని ముందుకు పోవలసి యున్నది. తెలంగాణ ప్రాంతములో పెద్ద పరిశ్రమలున్నమాట నిజమే. ఇంకా పెద్ద పెద్ద పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలున్నట్లు కనబడుతున్నది వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఎంతో అవసరమున్నది, అందుకు పూనుకొంటున్నాము. ఆలోచిస్తే పరిశ్రమల విషయంలో కూడ అంతకంటె ఎక్కువ అవసరంగా ముందుకు పోవలసిన అవసరం ఉన్నది. ఇందుకు ప్రభుత్వం long term proposals తీసుకుని కృషిసల్పవలసి యున్నది. పంచవర్ష ప్రణాళికలలో కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టి మన ప్రభుత్వమే చేయగలుగుతుందో, లేక కేంద్రప్రభుత్వం సహకారం ఎంత వరకు ఉన్నదో పరిశీలించవలసి యున్నది. పెద్ద పెద్ద పరిశ్రమలకోసం కేంద్రం డబ్బును allot చేస్తున్నప్పుడు ఉత్తర భారతదేశంలోని అస్సాం మున్నగు ప్రాంతాలే ఎక్కువగా వారి దృష్టిలో ఉన్నట్లు కనబడుతోంది. దీనికి కారణం దక్షిణ భారతదేశంలో మధ్యగా ఉన్న ఆంధ్రప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి తగు అవకాశాలున్నాయనే

విషయానికి వారి దృష్టి మరల్పక పోవడమేనని నేను అనుకొంటున్నాను. కాబట్టి మన ప్రభుత్వం ఇక్కడ పెద్ద పరిశ్రమలు స్థాపించడానికి అనువైన పరిస్థితులున్నాయని కేంద్రానికి తెలియజేసి, పరిశ్రమల ఏర్పాటుకు పూనుకోవాలని కోరుతున్నాను వ్యవసాయకంగా అభివృద్ధి చెందించవన్న ఆంధ్రప్రాంతంలో ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి దేశంలో పెద్ద ఆందోళన ఉన్నది ఈ సభాముఖంగా కూడ యీ విషయం వస్తున్నది. ధాన్యాగారంగా పేరొందిన ఆంధ్రప్రదేశ్‌లో ధరలు విపరీతంగా పెరిగిపోవడం బాగాలేదు. దీనికి ఒక మార్గం ఆలోచించడం ఉచితమనుకొంటున్నాను. కేంద్ర ఆహారమంత్రిగారు మన దేశంలో సంవత్సరానికి ఎన్ని కోట్ల టన్నుల బియ్యం తక్కువ అవుతుందో అంచనాలు వేసి ఆ అంచనాల ప్రకారం ఇతర దేశాల నుంచి ధాన్యం తెప్పించి buffer stock గా ఉంచి; అవసరమైనప్పుడు దేశంలో release చేయడం ద్వారా ఆహార ధాన్యాల లోటును control చేయడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఆ విధంగానే మన ప్రభుత్వం కూడ పంటకళ్ళాల రోజులలోనే ఒక ధర నిర్ణయించుకొని ధాన్యాన్ని కొని, ware houses లో stock చేసి, అవసర సమయాలలో release చేసినట్లయితే ఆహార ధాన్యాల ధరలు పెరగడానికి అవకాశం ఉండదు. ధాన్యాలను నిల్వచేసి, ధరలు పెరగడానికి కారణ భూతు లౌతున్న వారికి ఆ స్కారం ఉండదు. పంటలు వచ్చు సమయంలో కాక, ఒక ౫.౬ నెలలు పోయిన తరువాత ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి చిన్న చిన్న fair price shops తెరచినంత మాత్రాన ఆ పరిస్థితిని, తట్టుకోలేమని నేననుకొంటున్నాను. హైదరాబాదు వంటి నగరంలో fair price shops పెట్టి రోజుకు ఒక బస్తా బియ్యం అమ్మించినా కూడ పేదవారికి సహాయం చేయడం జరుగదు. అది మనలను మనం మోసం చేసుకొన్నట్లే అవుతుంది. కోట్లకొలది రూపాయల డబ్బు ఖర్చుచేసి పెద్దపెద్ద ప్రాజెక్టులు మున్నగునవి కట్టినా ఆహార ధాన్యాల ధరల పెరుగుదల మూలంగా పల్లెలలోను, పట్టణాలలోను కూడ ఆహార సమస్య ఎక్కువగా ఉంటున్నది. కాబట్టి ప్రభుత్వం దీనిని ఒక major issue గా భావించి, పరిష్కార మార్గం అవలంబించాలి. కేంద్రప్రభుత్వం దేశం లోని లోటును బట్టి buffer stock ఉంచి, అవసరమొచ్చినపుడు release చేయాలని ప్రయత్నిస్తున్నది. మన ప్రభుత్వం మనం ఇతరులకు ఇవ్వగా మనకు ఎంత ధాన్యం తక్కువ అవుతుందో తెల్సుకొని, అంత స్టాకును ముందుగా procure చేసుకొని అవసరమైనప్పుడు release చేసినట్లయితే ధరలు పెరగడానికి వీలులేకుండా ఉంటుంది. ఈ విధానాన్ని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక పరిశ్రమల సమస్య ఉన్నది. శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిగారు యీ శాఖకు మంత్రిగా వచ్చారు. పరిశ్రమల విషయం ఆలోచిస్తానని కూడ చెప్తారంటున్నారు,

కొత్తగూడెములో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించడానికి నిర్ణయం జరిగిందని బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. అందుకు ధన్యవాదాలు. నా నియోజకవర్గంలోనే యీ ఫ్యాక్టరీ స్థాపన జరుగుతున్నందుకు సంతోషంగా ఉన్నది. ఇంతేగాక, రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ ఉన్న ప్రాంతంలో బొగ్గుగనులు, ఇతర లోహాలు దొరక డానికి అవకాశం ఉన్నది. మంచిరియాలలో కూడ కొన్ని గనులున్నట్లు తెలుస్తున్నది గోదావరి bed లో coal mines ఉన్నట్లు కనబడుతున్నది కేంద్రప్రభుత్వం వారు చేసిన సర్వేలవల్ల minerals ఉన్నట్లు తెలుస్తున్నది వాటినన్నింటినీ వినియోగించుకోడానికి, పరిశ్రమల నభివృద్ధిచేయడానికి పరిశ్రమల మంత్రిగారు పూను కొంటారని ఆశిస్తున్నాను. వీటిని long term plan గా తీసుకున్నప్పటికీ, ఎక్కువ డబ్బు కావలసియున్నప్పటికీ, కుటీర, చిన్న పరిశ్రమల అభివృద్ధికి తగినంత ధనాన్ని కేటాయించవలసిన అవసరమున్నది. 10 లక్షల రూపాయలో, ఎంతో, చిన్న కుటీర పరిశ్రమలకు కేటాయించడం ఒక policy గా భావించాలి ఏదో సాధారణ విషయమని తలంచకుండా వీటి అభివృద్ధికి పూనుకుంటే నిరుద్యోగ సమస్య నివారణకు మార్గం ఏర్పడుతుందని ఎంచాలి. పెద్ద పరిశ్రమలకు machinery తెప్పించు కోవాలంటే foreign exchange ఇబ్బంది ఉండవచ్చు. కోట్లకొలది రూపాయలు కేటాయించడంలో ఇబ్బంది రావచ్చు. కాని, చిన్న కుటీర పరిశ్రమల నభివృద్ధిచేయ డానికి foreign exchange రానవసరం లేదు. Technical experts లేకపోవడం మూలంగా ఇవి ఆగిపోయే పనిలేదు. కోట్లకొద్ది డబ్బు ఖర్చుపెట్టాలనే point లేదు. కాబట్టి ఇటువంటివాటి విషయంలో ప్రభుత్వం శ్రద్ధచూపినట్లయితే ఎక్కువమందికి employment చూపించడానికి వీలవుతుంది. 2,3 కోట్ల రూపాయలు ఖర్చుచేసి, ఫ్యాక్టరీ స్థాపించి, 4,5 వేలమందికి ఉద్యోగాలు చూపించేదానికంటే అందులోని 4వ వంతు ధనం Small Scale and Cottage Industries కొరకు వినియోగించి నట్లయితే అంతకంటె ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించవచ్చును. పల్లెలలో ఇదివరకునుంచీ ఉన్న గృహపరిశ్రమలను అభివృద్ధి చేసినట్లయితే, కొంతమందికి technical education ఇవ్వవలసిన అవసరం లేకుండానే, వాటిని ప్రోత్సహించ డానికి, నిరుద్యోగాన్ని దూరంచేయడానికీ, అవకాశం ఏర్పడుతుందని నేను భావిస్తున్నాను. Development plans లో ఇది ఒక ప్రధానభాగంగా గుర్తించాలి Block areas లో Primary Health Centres మున్నగునవి ఏర్పాటు చేసినట్లే, Cottage Industries, Small Scale Industries ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది.

Educated unemployment చాల ఉన్నది. చదువుకున్న వారికే ఉద్యోగావకాశాలు లేకపోవడం జరుగుతున్నది. Employment exchanges లోని record చూచినట్లయితే హైస్కూలు చదువు చదివినవారికీ, యూనివర్శిటీలలో

చదివినవారికి కూడ ఉద్యోగాలు దొరకనట్లు తెలుస్తుంది. అందువల్ల, వారిలో చాల నిరుత్సాహం ఏర్పడుతున్నది. ఇది చాల dangerous point అని నేనను కొంటున్నాను. ఎంతత్వరగా వీలైతే అంతత్వరగా ఈ educated unemployment ను దూరంచేయడానికి పూనుకోవడం ఉచితమని మనవిచేస్తున్నాను

పెద్ద పెద్ద ప్రాజెక్టులను నిర్మిస్తూనే వున్నాము. పెద్ద పెద్ద నదులకు కట్టలు కడుతున్నాము. అందుకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాము వాటితో గ్రామాలలో ఉండే రైతులకు ఉత్సాహం కలగడంలేదు వారి వారి ప్రాంతాలలో వుండే చిన్న చెరువులు, కుంటలు బాగుచేయించి నీటివసతులు కల్పించితే వారికి ఉత్సాహం కలుగుతుంది. నాగార్జున సాగరం కడుతున్నాము, పోచంపాడు కడతామని పెద్ద పెద్ద పేర్లు చెప్పినంత మాత్రాన గ్రామంలోని రైతుకు కడుపునిండుతుందని కాని అతని పొలానికి నీరు వస్తుందని కాని అనుకోడానికి లేదు చిన్న నీటివనరుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని అనుకుంటాను. రెండవ-పంచవర్ష ప్రణాళికకు ఆఖరు సంవత్సరంలో చిన్న నీటి వనరుల అభివృద్ధికి రిపేర్లకు top priority ఇవ్వడం అవసరం అనుకుంటాను అప్పుడే ప్రజలలో వుండే నిరుత్సాహాన్ని దూరం చేయడానికి, ఎక్కువ ఆహారం పండించడానికి వీలుంటుంది అనుకుంటాను. మరొక విషయం—స్పోర్ట్సు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఇక్కడ ఒక స్టేడియం కట్టబోతున్నట్లు బడ్జెటు ప్రసంగంలో వున్నది హైదరాబాదు, సికింధరాబాదు నగరాలలోనేకాక రాష్ట్రంలోని ఇతర పట్టణాలలో కూడా స్పోర్ట్సు ప్రోత్సహించాలని, విద్యాసంస్థలలోను యూనివర్శిటీలలోను sportsmen కు అడ్మిషన్ల విషయంలో ప్రత్యేకత ఇచ్చి వారిని ప్రత్యేక category గా భావించి ప్రోత్సహించాలని అనుకుంటాను. హైదరాబాదు పోలీసులో భారతదేశంలోని మంచి ఆటగాళ్ళు వున్నారు ఇటీవల అనుభవాన్ని బట్టి క్రికెటులో కూడా మన రాష్ట్రంనుంచి మంచి ఆటగాళ్లు వచ్చే అవకాశం కన్పిస్తోంది. యువకులకు మంచి అవకాశాలు కల్పించి ఉత్తమ జాతిగా తయారుచేయుటకు ఇది ఒక long term policy గా భావించి ప్రభుత్వం పూనుకుంటుందని అనుకుంటున్నాను. అధ్యక్షులవారికి ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను.

*(Mr. Speaker in the Chair)*

**Sri P. Anthony Reddy (Anantapur)* : Mr. Speaker, Sir, I endorse the statement made by the various hon. members of the Congress Legislature Party in congratulating the hon. Finance Minister for giving us a well-balanced budget.

From a review of the editorials written in various newspapers on our State Budget, one feels satisfied that the

Government is really having the thought of the welfare of the State. Various aspects of development have been completely emphasised. Agriculture, which is the main industry of our State is given proper emphasis. Agriculturists are given loan facilities to produce better. They are given irrigation facilities, in order that they may work harder and produce more food stuffs. In other aspects such as industrial development, which has been very backward in our State, the present Government is taking active interest. Various industries like the Andhra Paper Mills of Rajahmundry, the Gudur Ceramic Factory, Gudur, Nellore district various sugar factories, yarn mills, etc. have all been provided well to develop better and to produce more. The most happy thing is the starting of a fertilizer factory at Kothagudem. I consider that when this factory comes into production, the shortage of fertilizers will be completely solved.

In the matter of solving the unemployment problem among the educated-unemployed, from the various statistics the hon. Leader of Opposition quoted yesterday, we were satisfied — though the hon. Leader of Opposition was not satisfied — that Government are doing their best to solve this problem. Government started throughout the State — in almost all districts — Polytechnics in order to help the educated unemployed and to make them earn a living by the skill of their hands. I am sure that in due course the problem of educated unemployed will be reduced to a very great extent.

Well, Sir, if I go on praising the activities of the Government and do not point out some of the defects that are still existing, the hon. members of Opposition may call my speech an exaggerated one. All things are not quite good in the State. I would like to bring to the notice of the Government atleast three defects which require immediate rectification.

Government have started Neera Cooperative Societies. I feel, Sir, with my experience in this field— though I am

not a party to it -- that these are neither cooperative societies nor do they sell neera. Usually these societies are dominated by one person who behaves as if he were a dictator and all the other members of the society are mere servants. He manages to pocket all the profits— no doubt giving a share of it to the police and others. Thus, he carries on in the name of cooperative society this lucrative business to fill his own pockets.

Secondly, Sir, this neera is to be supplied only in the morning. But the workers who work in the fields or do some labour require neera only late in the afternoon. When neera is kept till late in the afternoon it gets fermented. The sale of this neera is illegal. There is no sale for neera in the morning and when there is demand for it, it is already fermented neera This is a vicious circle. Government should note this and try to escape from this vicious circle. They must allow neera to be sold till 4 O'clock or 5 O'clock and even issue regulations for allowing certain percentage of alchohol to exist in the neera. Otherwise, if neera societies stick to rules, the people will get accustomed to break the rules. Therefore, I appeal to the Government to study the working of these neera societies and do some thing immediately. I would even go to the extent of saying that as the neera cooperative societies are not working properly, it is better that the Government auctions every neera shop in every revenue village and get some money to the Treasury. After all we are badly in need of money now especially for our planned schemes. Instead of taxing the poor ryot and the poor people by levying or increasing the taxes, it is better to get a few crores of rupees... may be Rs. 10 to 12 crores— by auctioning these neera shops and filling the coffers of Government and at the same time giving some relief to the poor people.

I would like to bring to the immediate attention of the Government another point. It is with regard to the promotion of N. G. Os. to gazetted scale. There is lot of nepotism, favouritism and even communalism prevailing. The inci-

dent that happened in the Government of India — i. e. the suicide of Dr. Joseph—is an eye-opener to the Government. Honest people, hard-working people, people who are noted for their efficiency do not get promotion, because they are victims of nepotism, favouritism and communalism in the departments. That is why, the British in their days had made it a rule that no departmental head should be in charge of a department for more than three years. Our Government relaxed the rules and the departmental heads continue in their positions for a number of years. In a number of cases, they give extension from year to year. That is a bad policy. A few months back I brought to the notice of the hon. Finance Minister a case in the Commercial Taxes Department. When the list of eligible candidates for promotion was to be submitted, the Commissioner of Commercial Taxes made surprise visits to all offices of the D.C.T.Os. who were due to promotion, found fault with their files or records in some manner or other, framed charges against those poor officers and delayed sending their lists to the Service Commission. There are really efficient officers who put their heart and soul to the work in order to increase the revenues of the State. All these points are ignored. Their minor clerical defects are exaggerated and their promotion is unnecessarily delayed. There may be similar cases in other departments also. So, it is the duty of the Government to see that such things are rectified immediately.

Another defect which I would like to bring to the notice of the Government is undue delay due to red-tapism which has led to corruption, inefficiency and undue delay in our administration. Our hon. Finance Minister has made some reform at the Secretariat level. That is, every secretariat department is given a Financial Adviser in order to expedite papers. But red-tapism exists not only at secretariat level but at the district level also, and at taluk level also. Government must pay attention to this and see what all is possible to reduce the red-tapism and thus increase efficiency in the departments and reduce corruption in the departments.

Lastly, Sir, I would like to mention one important thing for which I have to praise the Government. That is regarding decentralization. Especially for implementing planned schemes, the starting of Zilla Parishads and Panchayat Samithis is very good. I am sure that hereafter there will be harmoneous development of all villages. The members of these samithis and the parishads are the people on the spot and they know the real needs of every village—they know every nook and corner of every village—and they will be able to implement the schemes efficiently; and effectively. But unfortunately in the planned schemes,—especially N. E. S. Blocks—about one third of the amount allotted goes towards administrative expenditure. It is rather too much and there is lot of scope for reducing the expenditure. We have innumerable extension officers with little or no work. Why should we not remove a few officials who have really no work, like the S.E.Os? With due deference to the hon. lady members, I feel with my experience that the S.E.Os. or Mukhya Sevikas have almost no work This lady has to go and advise the old mothers as to how they should conduct delivery cases and how they should bring up their children. Do you think that the old mothers who have brought forth four or five children will have any respect to the advice given by a college girl? I do not think. Therefore, I feel that these posts are unnecessary. If the Government feels that these posts are necessary, let them recruit candidates from teachers who are mothers and whose age is about forty years so that the advice given by these experienced mother-teachers will be taken by the village ladies and respected.

These are the defects which I have brought to the notice of the Government. If these defects are removed, our State will be the most progressive State of our Country and I am sure the people of Andhra Pradesh will be happy about it.

Thank you very much, Sir.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, మన క్రొత్త బడ్జెటు క్రొత్త మంత్రివర్గముతో, క్రొత్తరంగుతో ప్రారంభమైనది. ఇదివరకు మొట్టమొదటి బడ్జటు light blue లో ఉండేది. ఇప్పుడు thick red లో ప్రారంభమైనది. అందువల్ల బహుశః పాలసీలుకూడ redగా ఉంటాయేమోనని ఆశించాల్సినఅవసరం వస్తున్నది. అది లేదంటే భయపడాల్సి వస్తుంది, ఉందంటే సంతోషించాల్సి వస్తుంది Socialist pattern of society నుంచి socialization కి కొంత మార్గం తీస్తుంది ఇది అఖరు బడ్జటు అంటే, మంత్రివర్గానికి కాదు రెండవ పంచవర్ష ప్రణాళికలో ఆఖరు సంవత్సరములో యిస్తున్న బడ్జటు ఇది అందువల్ల యీ బడ్జటులో రాబోయే ప్రణాళిక గురించి ఉండాల్సిన అవసరం ఉంది. మొట్టమొదట ఆలోచిస్తే బడ్జెటును తయారు చేయడంలో కొంత మార్పు అవసరం ఉంది. నేను ముఖ్యంగా ఫైనాన్సు శక్రటరీగారిని శ్రీ అబ్బాసీగారిని అభినందించవలసిఉంది. Presentation of the Budget—యిదివరకు ఉన్నట్టుగా విసుగ్గా ఉండకుండా ఆ speech చాలా బాగా ఉంది. దాని content గురించి ఇప్పుడప్పుడే చెప్పడం లేదు. రెండవది, తెలుగు చేసిన అతనిని అభినందించవలసిన అవసరముంది. ఇదివరకు తెలుగులో బడ్జటు వస్తే చదువుకోడానికి విసుగుగా ఉంటుంది అనుకుంటున్నాం, కాని ఇది చాలా బాగాఉంది; ఇది రెండవ పర్యాయము బాగా ఉండడం. శ్రీ గోపాలరెడ్డి గారి మొదటి బడ్జటు తెలుగులో వచ్చినపుడు చాలా బాగాఉంది. తెలుగులో ఎవరు అనువదించారో వారిని అభినందించవలసివుంది. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు అనువదించలేదని అర్థం అయినది. ఎందుకనగా వారు చదువుతూన్నపుడు రెండు మాటలు వచ్చేటప్పటికి అవి ఎక్కడివని వారు వెతుక్కున్నారు కాబట్టి వారు స్వయముగా translate చేసి వ్రాసినది కాదని మాకు బోధపడినది. అనువదించిన వారిని అభినందిస్తూ, శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఆ విధముగా తయారు చేయించినందుకు ప్రత్యేకముగా వారిని అభినందిస్తున్నాను. ఇక బడ్జెటు స్వరూపం గురించి ఆలోచించేటప్పటికి మన రాష్ట్రం ఇంత పెరుగుతూ ఉంటే దీనికి తగ్గంతగా ఈ బడ్జెటు ఉన్నదా, దానికి కావలసిన imagination ఈ Ministry కి ఉందా అనే సందేహం కలుగుతున్నది. ముఖ్యంగా Planning Ministry కి మాత్రం imagination లేదని నాకు దిగులువేస్తున్నది. దానికి కారణం: మూడవ పంచవర్ష ప్రణాళిక వార్షియబోతున్నాము, ఇండియా మొత్తానికి 12 వేలకోట్ల రూపాయలు బడ్జెటువేశామని చెప్పారు. అయితే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము చాలా పెద్దది, పరాష్ట్రానికి పోయినా అంటారు—"మీ కేమయ్యా? You have every potentiality. ఎటుచూసినప్పటికీ కావలసినంత ఉంది" అంటారు. కాని మనకులేని potentiality ఒకటే. Spend చేసే potentiality మంత్రిగారికి లేదు. ఈ సందర్భంలో వారి ఉపన్యాసము చదివి వినిపిస్తాను.

"The Planning and Development Minister, Sri Pidathala Ranga Reddy indicated here today that the Third Five Year Plan for the State envisaged an outlay of Rs. 350 or 400 crores."

అని చెప్పారు. మనం ఇంతవరకు 30 కోట్ల రూపాయలకంటె ఖర్చు చేయలేకుండా ఉన్నాము ఒక వేళ ఏటా పంచవర్ష ప్రణాళికవస్తే 50 కోట్ల రూపాయలు కన్నా ఖర్చు చేయలేమేమో! అందువల్ల మొత్తంగా కలిస్తే 300 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేయగలం అంచనా వేసుకుంటే 250 కోట్లు వేయవచ్చు. హిందూ పత్రికలో రిపోర్టు చదువమంటే చదువుతాను. బద్రుకా కాలేజిలో వారి స్పీచ్ చాలా దీర్ఘంగా ఉంది.

"Sri Ranga Reddy who was presiding over the function at the Badruka College, said that the departments have put up the drafts which would involve a total outlay of Rs. 700 crores. Even at the rate of Rs. 60 crores per year, they would not be able to spend more than Rs. 300 crores during the Third Five Year Plan......"

అని చెప్పారు. దీనిలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి చేయి కూడా ఉంది. Staff అంతా 600 కోట్ల రూపాయలవరకు తయారుచేసి ఇస్తే, దానినితగ్గించేసి 485 కోట్లకు తీసుకువస్తున్నామని చెప్పారు. వారి ఉపన్యాసములో spill overs ఉన్నాయని చెప్పారు. Spill over projects అదనంగా తీసుకొనేవి కావు అవి imagination కి అందేవి కావు. అవన్నీ కలిపితే 159 కోట్లు అవుతున్నవి. ముందు ప్లాను ఎంతవరకు అవుతుందంటే 300 కోట్ల కన్న ఎక్కువ తీసుకోలేదని spill-over కి 159 కోట్లు తీసేయవలసినది అని అంటున్నారు. ఇక మిగిలేది 200 కోట్ల కన్నా లేనట్లయితే 1200 కోట్ల రూపాయలు పెట్టి భారతదేశాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచనలో ఉన్నప్పుడు మనం నిదానంగా ఆలోచించుకోగలిగింది ఆంధ్ర దేశములో 200 కోట్ల రూపాయలు అయితే red colour వేసినదానికి అర్థం ఉండదు. కలరు మాత్రమే అవుతుంది. దానిలోపల అన్నీ తెల్లకాగితాలే మిగులుతాయని దిగులుగాఉంది. ఆ దిగులు తీరిస్తే వారిని అభినందిస్తాను; సంతోషిస్తాను. అయితే గవర్నమెంటు ఎందువల్ల బాధపడుతున్నది? మనకు volume of work పెరిగినంతగా efficiency గాని imagination గాని department staff లో పెరగలేదు. దానికి కావలసిన administrative efficiency మాత్రం లేదు. అది మాత్రం ... ఉండకపోవాలి. ... 35 కోట్ల రూపాయలలో ప్రారం... ... మదరాసు బడ్జెటు లెక్క 12 కోట్ల

యోపాయలతో ఉండేది. దానితో తయారుచేసుకోవలసినదే. కాని ఎందువల్ల చేయలేకపోయినారు ? నాగార్జునసాగర్ కి డబ్బు అడుగుతున్నామనుకుంటున్నాం గాని పనిచేయలేదని చెబుతున్నారు, ఎందువల్ల పని చేయలేకపోతున్నారనే దానికి ఇంకోటి చెప్పారు.

"The Third Five Year Plan particularly satisfies this with the required personnel to push through the schemes"

మనకు కావలసిన జనం లేరు కనుక సంకుచితంగా తగ్గించుకోవాలి అన్నారు ఒక వైపు ఏమి చెబుతున్నాం ? భారతదేశానికి కావలసిన కార్యక్రమాలు వేసుకోవాలి. దానిని నడపడానికి జనం ఉన్నారు. మనకున్న సంపదల్లా జనమే. ఇతర దేశాల వారు సహాయం చేస్తున్నారు. వాటిని సరిపోయేటట్లు ఎందుకు ఉపయోగించుకో లేవని మనం దిగులుపడుతున్నాం. అటువంటప్పుడు administrative గా మనుష్యులు లేరు, personnel కి మనుష్యులు లేరు అంటున్నారు. చదువుకున్న యువకులలో ఎక్కువ మందికి ఉద్యోగాలు లేవంటే ప్లానింగు ఆలోచన ఎక్కడ ఉందో నని విచారపడవలసి వస్తుంది. Personnel లేరంటున్నారు, అందుకోసం మూడేండ్ల కోర్సు, short term course, ఎందుకు పెట్టకూడదు ? అది ఎందుకు ఆలోచించ కూడదు ? Efficiency కావాలి, చాలా పెద్ద long range programme ప్రకారంగా విద్యార్థులు తయారు కావాలని అంటారు, యూనివర్శిటీ ఎడ్యుకేషను మీద నిన్న శ్రీ శ్రీమాలిగారి ఉపన్యాసము వచ్చింది. యూనివర్సిటీ ఎడ్యుకేషనులో unemployed గా ఉన్నవారి సంఖ్య ఒక మిలియను వరకు పెరిగింది. బడుల సంఖ్య తగ్గిస్తే చదువుకునే వారు తగ్గిపోతారు, సరిపోతుంది, అన్నారు.

ఒక వైపు నుంచి 'విద్యార్థులు లేరు. చదువుకొన్నవారు లేరు, technical people లేరు' అని చెబుతున్నాము. ఇంకొక వైపునుంచి 'చదువుకొన్నవారు ఎక్కువ అవుతున్నారు, unemployment వస్తున్నది. చాల బాధగా వుంది, వారిని తగ్గిద్దాము' అని అంటున్నాము. ఈ రెండింటి యొక్క వైరుధ్యము చూస్తే Third Five Year Plan లో మనము ఏమి చూడబోతామోనని భయము వేస్తున్నది. Administrative reforms చూద్దామా అంటే అది తీసి ఇది పెట్టడము, ఇది తీసి అది పెట్టడంగా వుంది, అది మంచిపద్ధతి కాదు. రెవెన్యూ బోర్డును తీసి పారవేయాలని ఆలోచిస్తున్నారు; సంతోషమే. రెవెన్యూ బోర్డును తీసేసి Regional Officers ను పెట్టాలని అంటున్నారు. Democracy కావాలని అంటున్నారు. సమితులు, పరిషత్తులు ఏర్పాటు చేశామని అంటున్నారు. వారికి ఏమి అధికారాలు ఇచ్చారు ? ఎవరిని appoint చేసుకొనే అధికారము కూడ వారికి లేదు. ఒక కమిటీని వేయాలనుకొంటే గవర్నమెంటే మ్యుగ్గురిని వేస్తుంది.

బడ్జెటు తయారుచేసే పద్ధతా— పాతపద్ధతే. స్పీచ్ మాత్రము కొత్త బాగుంది. ఈ పుస్తకాలకు రు. 1500/—లు అయివుంటుంది. దీనిలో planning కు సంబంధించిన accounts, ఇతర accounts గురించి మాత్రమే చెబుతున్నారు. అందు చేత అంత విస్తృతముగా పుస్తకమక్కరలేదు. ఆ రెండింటి గురించే ఇస్తే సరిపోతుంది. కనుక దీనిని మార్చవలసిన అవసరముంది. Planning లో ప్రధానముగా మార్పు రావాలి. British Financial Policy ని discuss చేసి ఒక రిపోర్టును తయారుచేశారు ఇవాళ తయారుచేయు బడ్జెటులలో మార్పు రావాలని చెప్పారు. మన ఇండియాలోనే కాదు. Planning అమలులో వున్న అన్ని దేశాల లోను కూడ ఈ మార్పు రావాలి Socialist దేశములు కానివ్వండి, capitalist దేశాలు కానివ్వండి. ఈ బడ్జెటును తయారు చేయడములో finances ను సరిపుచ్చుకొని planning ను నడపాలనే అభిప్రాయమునకు వచ్చారు. దాని ప్రకారము రిపోర్టు తయారుచేశారు. దాని విషయములో ఒక complaint లేక పోలేదు. ఇవాళ తయారయ్యే బడ్జెటులు ఎలా వున్నవంటే 5 సంవత్సరముల బడ్జెటును 5చే భాగించి, అచ్చు వేసుకొంటే సరిపోతుందనే మాదిరిగా వున్నవి. ఆ పద్ధతి ప్రకారము నడుస్తున్నామా అంటే అది లేదు. నిరుడు వచ్చిన heads ను ఈ సంవత్సరము తీసి పారవేస్తే ఇబ్బంది వుండదు. ఈ బడ్జెటును 5 సంవత్సరముల నుంచి వరుసగా చదువుతున్నాను. అన్ని heads అవే వస్తున్నవి. వాటిల్లో మార్పు రావాలి. ఇవాళ planning ను గురించి ఆలోచించినపుడు imagination expand కావాలి. దానికి కావలసిన capacity ని పెంచాలి అందుకొరకు మార్పు రావాలి. Nationalisation తీసుకొని వస్తున్నామని అంటున్నారు. Planning లో ఒక భాగమని Nationalisation అంటున్నారు గవర్నమెంటు కున్న ఆంధ్ర పేపర్ మిల్సును తీసుకొనిపోయి Joint Stock Company కి ఇద్దామా అని ఆలోచిస్తున్నారు. అప్పుడు ఈ nationalisation ఏమవుతుంది? Cooperative Farming తీసుకొని వస్తామని అంటున్నారు. పొలాలు తీసుకొని వచ్చి మళ్ళీ పంచుతారురా అని చెప్పే సహకార ఉద్యమ వ్యతిరేకులు చాలమంది వున్నారు. వారికి చేతులెత్తిన nationalisation అవుతుంది, మరొకటి కాదు. Nationalise చేసి దానికి వేరే corporations పెడుతున్నారు. ఆ కార్పొరేషన్లు autonomous boards. ప్రజల దగ్గర నుంచి పెత్తనం కావాలని democratic sentiment తో తీసుకొంటున్నారు. ఇప్పుడు Road Transport కి ఒక బోర్డు వుంది, electricity కి బోర్డు వుంది, ఇది అంతా ఎందుకు అని అడుగుతున్నాను. ఉత్తర దేశములో వున్న retired engineers కు స్థానము లేదనే ఉద్దేశముతో సెంట్రల్ గవర్నమెంటు ఆలోచించుకొని ఈ పద్ధతిని తీసుకొని వచ్చారు. Finances విషయములోకి వచ్చేటప్పటికి separate boards

ఏర్పాటు చేస్తున్నారు. ఆ boards యొక్క incomes separate గా లెక్క చెప్పేటప్పటికల్లా India Company's Act క్రింద register చేయాలి. India Company's Act క్రింద ఎప్పుడయితే register చేస్తున్నారో అప్పుడు దానికి వచ్చే ఆదాయములో income tax ఇచ్చుకోవాలి. గవర్నమెంటే డీల్ చేస్తే income tax కట్టనక్కరలేదు. నాగార్జునసాగర్ విషయములో జరిగిన సంగతి మీకు తెలుసు State Corporation పెట్టారు. శ్రీ రామకృష్ణదగ్గర ఏ.సి.సి సిమెంటు టన్ను రు. 48 లకు కొనడానికి ఒప్పుకొన్నారు దానికి ఇవాళ pay చేసేది ఎంత అంటే రు. 117 అని Finance Minister గారే ఒప్పుకొన్నారు. ఎందువల్ల pay చేయవలసి వస్తున్నది, పరిపాలన ఏ విధముగా నడుస్తోంది అని ఆలోచిస్తే nationalisation వలన ఈ విధముగా పోతున్నట్లు కనుపిస్తోంది. Nationalisation వికృత రూపములో మాత్రమే జరుగుతున్నది.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—* శ్రీ రామకృష్ణ గారికి టన్ను సిమెంటుకు రు. 117 లు ఇస్తున్నారని ఎప్పుడు చెప్పాను? 47½ రూపాయలే ఇస్తున్నట్లు చెప్పాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—* క్షమించాలి. నన్ను misunderstand చేశారు. సిమెంటు కంపెనీకి రు. 48 లు మాత్రమే pay చేస్తున్నారు. నాగార్జున సాగర్ కంట్రోలుబోర్డు నుండి కొనేదానికి ధర ఎంత వేస్తున్నారంటే— రు. 116/—లు. ఈ నడుమగా state corporation కు పోతున్నది. corporations ను autonomous Boards గా పెట్టడము వల్ల వారిని ఏమి అడగలేని పరిస్థితిలో వుంటున్నాము. Motor Transport కి ఒక corporation వుంది. దాని విషయమేదైన అడిగితే అది autonomous board కనుక ఒక్క కాగితము కూడ ముట్టుకోడానికి వీలులేదని ఇదివరకటి ముఖ్యమంత్రిగారు చెప్పేవారు. "మీరేదైన చెబితే corporation వారికి చెప్తాను. నాకేమి అభ్యంతరము అప్పా" అని చెప్పేవారు. ఆ అప్పా ఎవరికి చెప్పుకోవాలో మాకు తెలియదు. Nationalisation చేసినప్పుడు ప్రజలకు ఒక ఆశ వుంటుంది. ప్రజా ప్రతినిధులు అయిన మనము ఇక్కడ వుండి విమర్శించగలమని, ప్రజా ప్రతినిధుల మినిస్ట్రీ పరిపాలిస్తుందనే విశ్వాసముంటుంది. కాని ఏ Chief Secretary నో ఎవ్వరినో appoint చేసేటప్పటికల్లా ఆయన చిత్తము వచ్చినట్లు వ్యవహారము చేస్తూవుంటే nationalisation ఎట్లా అవుతుంది. అని అడుగుతున్నాను. Income Tax వేసేటందుకు వీలుగా corporate state ని నిర్మిస్తున్నాము ఇక education విషయము higher education ఇవ్వాలి. Universities కావాలి; Third Five Year Plan లో 5 Universities ను India లో పెట్టబోతున్నారు. గుంటూరు జిల్లాలో 21 కాలేజీలున్నవి, 8 వేల మంది students ఆ కాలేజీలో

చదువుకొంటున్నారు. అక్కడ ఒక యూనివర్శిటీ పెట్టేందుకు ప్రయత్నము చేయండి. లేకపోతే వరంగల్లు, రాజమండ్రి, గుంటూరు, అనంతపూర్, కర్నూలులో post graduate course లను పెట్టడానికి అయినా ప్రయత్నించండి. Medicine లోను, engineering లోను courses ను పెట్టండి. Students అందరిని తీసుకొనిపోయి పని చేయించడానికి ప్రయత్నము చేయండి. మొదటి ప్రణాళిక రు. 1200 కోట్లు అన్నారు. రెండవ ప్రణాళిక రు. 4800 కోట్లు అన్నారు. దానిలో pruning వచ్చింది రు. 500 కోట్లు తీసి పారేశారు. అప్పుడు రు. 4300 కోట్లు అయింది. ఆంధ్రదేశములోనే planning సక్రమముగా, విజయవంతముగా జరుగుతోందని చెప్పుకొంటున్నాము. తరువాత Third Five Year Plan కి రు. 10 వేల కోట్లు అన్నారు. అలా కాదు. రు. 12 వేల కోట్లు వేయాలని సెంట్రలు గవర్నమెంటు గవర్నమెంటు చెప్పింది. Democracy లో decentralisation వచ్చింది. మనమే planning ను సమర్థవంతముగా అమలు జరుపుకుంటున్నామని సగర్వముగా చెప్పుకొంటూ, మనమే explain చేయలేక పోయినట్లయితే ఇంక ఎప్పుడు ముందుకు పోతాము? 12 వేల కోట్ల రూపాయల development చేయాలని India Government అనుకొంటే ఆంధ్రదేశము రు. 250 కోట్ల కన్న ఎక్కువ development చేయలేమని అన్నట్లయితే, 12 వేల కోట్ల రూపాయల అమలు ఎక్కడ జరుగుతుంది అని ప్రశ్న వేస్తున్నాను. అందువల్ల imagination కావాలి. కనీసము 12 వేల కోట్ల రూపాయలలో సగము రు. 6 వేల కోట్ల రూపాయల development అయినా చేయాలి. అందుచేత planning విధానములో మార్పులు రావాలి. ప్లానింగు అమలు జరిగిన తరువాత అగ్రికల్చరు విషయము చూడాలి. కేంద్రప్రభుత్వానికి 2 లక్షల టన్నుల ధాన్యాన్ని ఇచ్చే ఏర్పాటు చేశామన్నారు. ఇవతల ఒక note ఇచ్చారు. ప్లానింగులో ఇంత వరకు ఏమిపని జరిగిందో చెప్పారు. దీనిలో చూస్తే—

"By the end of the fourth year of the plan 10.94 lakhs tons of additional food production is expected to be achieved in the State, thus leaving another 5.9 lakhs tons to be achieved in the fifth year of the plan." అని వుంది.

ఇప్పుడు అదనముగా 10 లక్షల టన్నుల ధాన్యాన్ని సంపాదించుకొన్నా, అందులో 2 లక్షల టన్నుల ధాన్యాన్ని కేంద్రమునకు అడుగుతున్నామంటే surplus అయినదో deficit అయినదో వూహించండి. మన బడ్జెటు ప్రారంభములో ఎట్లా అయితే surplus గా అవుపడి చివరకు deficit అయినదో, అలాగే మన agrarian reforms కూడా బాగుగా అవుపడి చెట్టలో లేనిదే అవుతోంది. ఉద్యోగస్థులకు జీతాలు ఎక్కువ చేశామన్నారు. దానిలో ఉత్సాహము కావలసిన లేదు.

బ్రహ్మానందరెడ్డిగారి కమిటీ report లో defects వున్నవా, లేవా అనేది పక్కనే యుండి ఉన్నదానిమీదనే మాట్లాడుదాము. రిపోర్టు క్రిందటి సంవత్సరము నుంచి ఇస్తామని అంటున్నారు. ఇంతవరకు చేరలేదు. వారికిచ్చిన జీతాలయినా ఇంతవరకు అమలు జరుగుటలేదు. ఇవ్వనివాటి సంగతి చెప్పడంలేదు. నేను agitation కోసము మాట్లాడడము లేదు. Administration విషయము గురించి మాట్లాడుతాను. వీటిని అమలు జరపడములో ఇంత ఆలస్యమవుతూంటే efficient administration అని ఎట్లా అనగలము? వారికి వెంటనే ఇవ్వకపోతే ఉత్సాహ మెక్కడనుంచి వస్తుంది? ఉత్సాహమివ్వలేకపోతే planning ను ఎట్లా నడపగలుగుతాము? ఇంతవరకు వచ్చిన ఖ్యాతి ఏమయిపోతుంది? అందుచేత nationalisation చేసినపుడు గవర్నమెంటుక్రిందనే వుంచండి, ఇంకొకరికి ఇచ్చి ప్రయోజనము లేదు. అప్పుడున్న Minister గారిని "ఇలా seperate గా boards క్రింద వుండడమువల్ల income tax పడుతుందా, లేదా అని అడిగితే ఆలోచించి చెపుతామని అన్నారు. ఇంతవరకు clarify కాలేదు. రు 207 కోట్లు అప్పుతో మనము మిగులుతూ వుంటాము. ఎప్పుడూ deficit financing నడిచినపుడు అప్పులుంటాయి. గోపాలరెడ్డిగారు చెప్పిన మాట జ్ఞాపకముంచుకోవలసి వస్తుంది. మనము రాబోయేతరానికి డెవలప్‌మెంటు లేక డెవలప్‌మెంటు పేరుతో అప్పులా అప్పుచెప్పేది అని అడుగుతున్నాను. Projects కోసము token grants పెట్టారు. Efficiency కోసము ప్రయత్నించండి. Wastageని తగ్గింపడానికి ప్రయత్నించండి. దానికి ప్రత్యేకముగా ఒక కమిటీని వేసి పరిశీలించండి. బడ్జెటు మొదట surplus గా అవుపడి deficit లో end అయినట్లే మొదట బాగానే వుందని చివరకు లేదనే స్థితి తయారు చేశారు. అధ్యక్షులవారికి నా నమస్కృతులు తెలియజేస్తున్నాను.

*శ్రీ డి. రామబ్రహ్మం (కప్పం):— అధ్యక్షా, మన ఆర్థికామాత్యులు అయిన బ్రహ్మానందరెడ్డిగారు, సమర్పించిన ఈ బడ్జెటును పూర్తిగా బలపరుస్తున్నాను. నూతన మంత్రివర్గము నూతనముగా బడ్జెటును ప్రవేశపెట్టింది. స్వాతంత్ర్య పోరాటములో నిలచి స్వాతంత్ర్య సౌధాల నిర్మాత అయిన మన కాశేశ్వరరావు గారికి పద్మభూషణ బిరుదు ఇచ్చారు. దానికితోడు మహాత్మాగాంధిగారు కలలుకన్న హరిజనునికి ముఖ్యమంత్రి పదవి లభించింది. మద్రాసు నుంచి మనము విడిపోయేటప్పుడు "ఆంధ్రులు ఎప్పుడూ కీచులాడుకొనే స్వభావము గలవారు, వారిలో అనైక్యత హెచ్చు" అని హేళన చేశారు శ్రీ రాజగోపాలాచారిగారు. ఇదివరకు మన ముఖ్యమంత్రిగా వున్న సంజీవరెడ్డిగారు మన ఆంధ్రదేశములో ఐక్యతను స్థాపించి, అఖిలభారత నాయకాగ్రగణ్యులలో ఒకరుగా అవడము గర్వించదగిన విషయము. ఆంధ్రదేశము నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినపుడు లోటు బడ్జెటులో వచ్చినా,

ఇప్పుడు అభివృద్ధిని సాధించి, రాబడిని పెంచుకొన్నందుకు ముఖ్యముగా ఆర్థిక మంత్రిగారిని అభినందించవలసి యుంటుంది. వేరుశెనగమీద, పత్తిమీద, గానుగలలో తయారయ్యే నూనెపైన sales taxను మినహాయింపు చేసినందుకు రైతులు చాలా హర్షిస్తున్నారు. కాని ఒక విషయాన్ని దీనిలో గుర్తించనందులకు విచారిస్తున్నాను. చెరుకుతో తయారు చేసిన బెల్లంమీద tax వుంది. దానిని కూడ మినహాయింపు చేయించవలెనని ప్రభుత్వాన్ని ఇదివరకే కోరాము. కనుక బెల్లంమీద tax ను కూడ మినహాయింపు చేయడానికి యోచన చేయవలెనని మీ ద్వారా మనవిచేసుకొంటున్నాను ఇక agriculture loans. ఈloans ను Agriculture Department వారుఇస్తున్నారు. Revenue Department వసూలు చేస్తున్నది. అప్పులు ఇచ్చేవారు ఒకరు, వసూలు చేసేవారు ఒకరు. ద్వంద్వ ప్రభుత్వముగా నడుస్తోంది. అప్పులిచ్చినవారికే ఇస్తున్నారు. అందరికీ అందడము లేదు. ప్రభుత్వము ఈ విషయములో యోచనచేసి ఒక డిపార్టుమెంటుకే అప్పుచెప్పినట్లయితే ఇచ్చినవారికే మరల ఇవ్వకుండా వుండడానికి వీలవుతుంది. ఇక ఎరువులను Cooperative Society ద్వారా సరఫరా చేయడము సబబైన విషయమే. అలాగే రైతుల పనిముట్లకు కావలసిన ఇనుమును cooperative societies ద్వారా సరఫరా చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పరిపాలనను వికేంద్రీకరణచేసి, అప్పుడే ఆ కార్యక్రమాలలో కొంత విజయము సాధించింది. పరిషత్తులను, సమితులను ఏర్పాటు చేసినందుకు అభినందించవలసి యుంటుంది. రాష్ట్రములో లంచగొండితనము పెరిగిపోయింది. ఈ సమితులు, పరిషత్తుల ద్వారా కొంత లంచగొండితనాన్ని అరికట్టవచ్చు. స్థానికముగా corruption జరిగినట్లయితే అక్కడే question చేయడానికి వారికి అవకాశములిచ్చి వున్నాము. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో, క్షామ పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వము ఆ క్షామ పరిస్థితిని గుర్తించి శిస్తు మినహాయింపుకు ఆర్డర్లు జారీ చేసినప్పటికి అక్కడ పరిస్థితులు తారుమారుగా వున్నాయి. క్షామ నివారణ కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలి. రోడ్లను మరమ్మత్తు చేయడానికి డబ్బును కేటాయించింది. ముందు రోడ్లను మరమ్మతు చేయడానికి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కొత్త రోడ్లు వేయడం కంటె ఇదివరకు వున్న రోడ్లనే బాగుచేయాలి. వాటిని స్థానిక పరిపాలనశాఖ వారు తీసుకొనలేదు కాబట్టి వాటికే డబ్బును వినియోగించవలసినదిగా మనవి చేసుకొంటున్నాను.

మొన్నటి దినము రాజగోపాలనాయుడుగారు మాట్లాడుతూ financial [illegible] మార్చి నుండి ఏప్రియల్ నెల ఆఖరువరకు పొడిగించాల్సిందని ప్రభు

జరగకపోవడమువల్ల పంటలు సకాలములో చేతికిరావు. అందువల్ల ప్రభుత్వము నిర్ణయించిన మార్చి నెలలోగా పన్నులు కట్టాలంటే కష్టముగానే ఉంటుంది. ఏప్రియల్ నెల ఆఖరు అయితే, అప్పటికి పంటలు చేతికి వచ్చి పన్నులు కట్టే స్థితిలో ఉంటారు గనుక, వారు చేసిన సూచన మంచిదే గనుక, ప్రభుత్వము ఏప్రియల్ నెల ఆఖరువరకు పొడిగించవలసిందిగా నేనుకూడ కోరుతున్నాను. ప్రభుత్వము ఈ సూచన అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

రైతులకు రెండు విధములుగ power supply చేస్తున్నారు. కొంతమందికి special guarantee మీద చార్జి చేస్తున్నారు. ఈ రేట్లు విధించడములో చాలా అన్యాయములు జరుగుతున్నవి. కొంతమందికి నూరు రూపాయల రేటు చార్జి చేస్తే, ప్రక్కన అదేచోటులో ఉన్నవారికి రెండు వందలు చార్జి చేస్తున్నారు. ఈ రేట్లనుగురించి ప్రభుత్వము గమనించి, సక్రమమైన రేట్లను రైతులవద్దనుంచి పుచ్చుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా మా చిత్తూరు జిల్లా ఆనకట్టలు గాని, ప్రాజెక్టులు గాని కట్టటానికి వీలులేనటువంటి జిల్లా. అక్కడ అంతయు బావుల క్రింద సేద్యమే జరుగుతున్నది. అలా జిల్లాలో ప్రతి సంవత్సరము క్షామము వస్తూనేఉంటుంది. వ్యవసాయమునకు సహాయకారిగా ఉండటానికి వీలు అయినన్ని subsidy wells ను grant చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇంతే కాకుండా మా జిల్లాలో కళాశాలలు ఇతర జిల్లాలలో మాదిరి లేవు. పరిశ్రమలు అభివృద్ధి చేసుకొనటానికి గాని, వ్యవసాయము అభివృద్ధి చేసుకోటానికి గాని Training Schools ను స్థాపించడము గాని ఎంతో అవసరము. అందువల్ల ప్రతి తాలూకా కేంద్రములోను Training Schools ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశము ఇచ్చినందులకు అధ్యక్షులవారికి నా అభివందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ వి. గున్నయ్య (పాతపట్నం—రిజర్వుడు) :— అధ్యక్షా, గౌ॥ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టును నేను హృదయపూర్వకముగా బలపరుస్తూ, కొన్ని ముఖ్యమైన విషయములు వారి దృష్టికి తీసుకుని రాదలచి మాట్లాడుతున్నాను. ఇప్పటికి నేను సుమారు పదిబడ్జెట్లుదాకా చూచాను. కాని ఈ సంవత్సరము ప్రవేశపెట్టినంత మంచి బడ్జెటును నేను ఏ సంవత్సరములోను చూడలేదు. ఈ బడ్జెటు అన్ని విధములుగను, అన్నిరంగములలోను చాలా తృప్తికరముగ తయారుచేయబడింది. అందుకు నేను ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను. హరిజనోద్ధరణకు మన ప్రభుత్వము ఎక్కువగ కృషిచేస్తున్నది. మన భారతదేశము మొత్తము రాష్ట్రములలోకి, మన రాష్ట్రము హరిజనుల విషయములో ముందంజ వేసిందని చెప్పక తప్పదు. హరిజనుల అభివృద్ధికొరకు గాంధీగారి

సిద్ధాంతరీత్యా మన ప్రభుత్వము ముందంజ వేసిందని మనకందరికీ తెలుసు. దీనిని ఎవ్వరు కాదనలేరు. పూజ్యులు, ప్రకాశంపంతులుగారు, ఉమ్మడి మద్రాసురాష్ట్రములో ముఖ్యమంత్రిగా ఉన్న సమయములో హరిజనోద్ధరణకొరకు ఒక కోటి రూపాయలు ఇచ్చారు. ఆ సొమ్ముతో హరిజనులు ఎంతో అభివృద్ధికి వచ్చారు. తరువాత రానురాను ఆ allotment ను తగ్గించివేశారు. దీనిని ఇప్పుడు పది లక్షలకే తగ్గించారు. కాని ఆదేమాదిరి ప్రతి సంవత్సరము ఒక కోటి రూపాయలు వారికొరకు ప్రత్యేకించటానికి ప్రభుత్వానికి ఉన్న ఆక్షేపణ ఏమిటో అర్థము కాలేదు. కనీసము యాభై లక్షలు అయినా allot చేసి ఉండవలసింది. అట్లా జరగలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఈ పదిలక్షలు "అదనం" అని అంటున్నాను. మొత్తము అంతా లెక్కవేసి చూస్తే సంవత్సరము ఒకటింటికి 38 నుంచి 40 లక్షల దాకా అవుతున్నది.

శ్రీ వి. గన్నయ్య:- అలాగైతే, ఈ అదనం అనే పదిలక్షలు కోటి రూపాయలకు పెంచినట్లయితే మన ప్రభుత్వము భారత దేశములోని రాష్ట్రములలో కల్లా ముందంజవేసినట్లేనని చెప్పవచ్చు. కాబట్టి శాశ్వతముగ ఒక కోటిరూపాయల ఫండును చేకూర్చటానికి ప్రభుత్వము కృషిచేయమంటున్నాను. దీనివల్ల హరిజనులకు ఇళ్లు ఏర్పడగలవు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 875 కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారు. ఇంత సొమ్ము ఖర్చుచేసినప్పటికినీ, block areas లో హరిజనులకు ఇళ్లుగాని, అభివృద్ధి కార్యక్రమములుగాని జరగలేదు. 1959 డిసెంబరు మొదటి తేదినుంచి రాష్ట్రములో రామరాజ్యము ఏర్పడింది. రాష్ట్రములో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు ఏర్పడినవి. ఈ పరిషత్తులకును, సమితులకును హరిజనుల అభివృద్ధి కార్యక్రమములు అప్పచెప్పకూడదని మనవిచేస్తున్నాను. అట్లా చేసేటట్లయితే, గ్రామాలలో ప్రస్తుతము ఉన్న politics సందర్భముగ హరిజనులను పైకిరానిచ్చే అవకాశము ఉండదు. అందువల్ల ఇదివరకుమాదిరిగనే హరిజనుల క్రింద ఖర్చుచేసే సొమ్ము Social Welfare Department ద్వారానే, కలెక్టరుద్వారానే జరపవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే, వాళ్లకొరకు చేయవలసిన పనులు అడుగంటిపోతవని హెచ్చరిస్తున్నాను. జిల్లాకు నూరు ఇళ్లు అనో తాలూకాకు ఇన్ని ఇళ్లు అనో, ఒక ప్రణాళికను తయారుచేయించి, ఆ విధముగ హరిజనులకు అందరికీ క్రమేణా ఇళ్ళు ఏర్పడే అవకాశము కలుగచేయాలని అంటున్నాను. వెయ్యేసి రూపాయలు ఖరీదుచేసే ఇళ్ళను ప్రతిసంవత్సరము ఇన్ని వందలు చేయాలి అనే దృక్పథముతో ప్రభుత్వము కృషిచేయాలని అంటున్నాను. గ్రామాలల్లో హరిజనులేకాకుండా ఇతర కులాలల్లోను అనేకమంది పేదవారు ఉంటున్నారు. వాళ్ళందరు ఇళ్ళులేక బాధపడుతున్నారు. వీరి అందరికీ ఇళ్లు కట్టించి

ముందుకు తెచ్చే విషయం గ్రామాలలో ఉన్న politics దృష్ట్యా సమితులకు అప్ప జెప్పకూడదు. అట్లా చేస్తే, వారి పరిస్థితి మరింత అధ్వాన్నము కాగలదు.

మా జిల్లాకు సంబంధించిన వంశధార ప్రాజెక్టు ఒకటి ప్రభుత్వము proposals లో ఉన్నది. ఈ ప్రాజెక్టును గురించి మా జిల్లాప్రజలు నేను పుట్టకముందునుంచి ఆందోళన చేస్తూ వస్తున్నారు. కాని ఆ ప్రాజెక్టు విషయములో ఇంతవరకు ఏమాత్రము పని జరగలేదు ఆ ప్రాజెక్టు వస్తే ఎకరానికి 20 బస్తాలు పండించగల భూమి— వేలకొలది ఎకరముల భూమి ఉన్నది. అది అంతా సాగులోనికి తెచ్చుకోవచ్చు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రము క్రింద ఉన్నప్పుడు ఆ ప్రాజెక్టుకొరకు ప్రతి సంవత్సరము లక్షో, యాభై వేలో ఇస్తూ వచ్చారు. అలాంటి మన ప్రభుత్వము పదిలక్షలే ఇచ్చారు. ఈ ఇచ్చే పదిలక్షలు అయినా ఏప్రిల్ నెల లోగా యివ్వాలని మనవిచేస్తున్నాను. ఆ ప్రాజెక్టు పని ప్రారంభించేటప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారిని పిలిపించి ఆ జిల్లా ప్రజలయొక్క కోరికలు నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. ఇటీవల నా నియోజకవర్గములో ఉప్పలపేట అనే గ్రామానికి వెళ్ళాను. అక్కడ తాళ్లాడవద్ద వంశధార నదికి ఒక బ్రిడ్జి ఎప్పుడో పర్లాకిమిడి రాజాగారు కట్టించారు. అది ఇప్పుడు రెండువేల రూపాయలతో రిపేరు చేయిస్తే, తాళ్లాడ, గరస గ్రామాల రైతులు సుమారు మూడువందల ఎకరాలు సాగుచేసు కోగలుగుతారు. ఎకరమునకు ఇరవై బస్తాలు పండిస్తున్నారు. అది రిపేరు చేయిస్తే రెండవ పంటకు ఆ నీరు ఆధారమవుతుంది. ఈ విషయమును గురించి నేను P.W.D. మంత్రిగారికి P.W.D. Engineer గారికి, కలెక్టరుగారికి వ్రాశాను. కాని ఇంతవరకు ఒక్కరివద్దనుంచి కూడ జవాబు రాలేదు. సంజీవరెడ్డిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు ఆ ప్రాంతమును పరిశీలించారు. ఆ విషయమును నోటుచేసు కుని వచ్చారు. దాని సంగతి ఏమిచేశారో తెలియదు.

అధ్యక్షా, మరొక ముఖ్యమైన విషయము మీ దృష్టికి తెస్తున్నాను. ఇదివరకు ఎసెంబ్లీ సమావేశము జరిగేటప్పుడు ఇక్కడ ఆఫీసర్ల గ్యాలరీలో డిపార్టు మెంట్ల సెక్రటరీ వచ్చి కూర్చుని విని, సభ్యులు చెప్పేవి నోటుచేసుకుని పోయి చర్య తీసుకు నేవారు. ఇప్పుడు ఒక్కరు కూడ కనబడడము లేదు. అప్పుడు శాసనసభ అంతా ఆఫీసర్లతో నిండి కిటకిటలాడుతూ ఉండేది. అలాంటిది ఇప్పుడు చప్పగా ఉంటున్నది. మేము చెప్పకునే విషయములు Finance Minister గారు, వారితో పాటు ఆ Concerned Secretaries వినవద్దా అని అడుగుతున్నాను. లేకపోతే మా వమలు నెరవేరవు అని మా అనుమానము. Secretaries కూడ వచ్చి కూర్చుంటే, వారు నోటుచేసుకుని వెళ్లి తగు చర్య తీసుకుంటారని ఆశపడుతూ ఈ విషయమును వారి దృష్టికి తెస్తున్నాను.

తరువాత మా జిల్లాలో శ్రీమునిగడ్డ అనేది ఒకటి ఉన్నది. అక్కడ రెండు వేల రూపాయీలు ఖర్చు చేస్తే రెండు వందల ఎకరములు సాగులోనికి వస్తుంది. రాష్ట్రములో ధాన్యమునకు ధర పెరిగిపోతున్నదంటే, పండించిన ధాన్యము చాలకపోవడమువల్లనే నని గుర్తించాలి. హెచ్చుగా ధాన్యము పండి, godowns లో పూర్తిగా నింపితే, ధర ఏ విధముగ పెరుగుతుంది? ప్రతి మానవునికినీ పొలము ఉండి, నీరు సప్లయి చేస్తే, అతను వ్యవసాయము ద్వారా పంటలు పండించుకుని సుఖముగ జీవించగలడు. పాత పట్టణము ఏరియాలో పూర్వము పర్లాకిమిడి రాజాగారు ఈ గడ్డలకు అక్కడక్కడ డాములు కట్టించారు. అదేవిధముగ బత్తిలి, ఎర్రగడ్డ స్కీము, మేలమెట్ట రిజర్వాయరు స్కీము, అరిపాక గడ్డ, ములగ మారిగడ్డ, ఇలాంటివి అనేకమైన స్కీములు ఉన్నవి. వీటి అన్నింటినీ కలిపి రిపేరుచేస్తే సుమారు మూడు లక్షలు ఖర్చు చేస్తే, సుమారు నాలుగు వేల ఎకరములు సాగులోనికి వచ్చే అవకాశము ఉన్నది. ఈ విషయమును గురించి ఇప్పటికి రెండు సంవత్సరములుగా చెబుతున్నాను. ఈ విషయాన్ని గురించి Engineer గారిని అడిగితే, అది ప్రభుత్వానికి వెళ్లిందని అన్నారు. ఇక్కడ ప్రభుత్వమును అడిగతే, ఇంకా రాలేదంటున్నారు. ఈ విషయమును గురించి మరల ఇంజనీరును కలుసుకున్నాను. అలాంటి పనులన్నీ కూడా సత్వరమే చేయించాలి. ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 125 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారంటే, సంతోషించవలసిన విషయమే. అది కాదనను. కాని, అది ఏ పదేళ్ళకో తయారవుతుంది. అది కట్టినాగాని మాకు కావలసింది చిన్న చిన్న పనులు, దేనివల్లనైతే గ్రామాలలోని ప్రజల కడుపులు మాడిపోతున్నాయో దాని నివారణ నిమిత్తం కొన్ని చిన్న చిన్న పనులు చేయవలసిన అవసరం ఉన్నది. వాటికి మూడు లక్షలు రూపాయలు ఖర్చు పెట్టితే చాలు" ఒక కాలవలో silt clearance చేసినంత లేదు. మూడు లక్షల రూపాయలు. ఆ పనులకు గాను మూడు లక్షల రూపాయలు ఇస్తే, పదివేల బస్తాల ధాన్యం ఇస్తామని అంటున్నారు ప్రజలు. కాబట్టి, ప్రభుత్వం ఈలాంటి చిన్న పనుల విషయంలో వెంటనే తగు చర్య తీసుకొని, అధికాహారోత్పత్తికిని, ఆహారధాన్యాల ధరలు తగ్గడానికిని తగినటువంటి ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని తమ ద్వారా ప్రార్థిస్తున్నాను.

ఇంకొక విషయం మనవి చేస్తున్నాను. నా area ఏజన్సీ ప్రాంతానికి దగ్గరగా ఉన్నది. అక్కడ గ్రామాలకు వెళ్ళితే, మద్యపాన దయ్యం అనేది ప్రతి చోట బాధిస్తున్నది. ఏ గ్రామంలోనైనా దానిని గురించి గట్టిగా మాట్లాడితే, [illegible] భయము కలుగుతుంది. దానికి కారణం అడిగితే, [illegible] మానే ఈ దుకాణాలు పెట్టించాడని అంటారు. ఒక [illegible] 300 రూపాయలు ఇచ్చేవారట. ఇప్పుడు కొత్త

సబ్ ఇన్‌స్పెక్టరు 300 రూపాయలకు బేరం చేశాడట. ఆ విషయం గురించి D. I. G. తో గాని, సూపరింటెండెంటుతో గాని చెబితే, "ఏమిటయ్యా, మీకు ఇష్టం లేకపోతే మీరు అట్లాగే చెబుతారు" అని అంటారు, అందుచేత ఈ మద్యపాన నిషేధాన్ని గట్టిగా అమలు పెట్టేందుకు గ్రామసంఘాలు ఏర్పాటు చేసి, ఆ village పంచాయితీ ప్రెసిడెంటు, గ్రామకరణం, తాశీల్దారు మొదలైనటువంటి వారిని ఆ సంఘాలలో నియమించి, ఆ గ్రామంలో దుకాణం ఉన్నదా, లేదా అని తెలుసుకొనుటకు వారితో visit చేయించి, వారి రిపోర్టును ప్రభుత్వానికి అందించటానికి తగినటువంటి ఏర్పాట్లు చేసి, దానిపైన గట్టి చర్యలు తీసుకొని ఈ మద్యపాన నిషేధమును బాగుగా అమలు జరుపుటకు ప్రయత్నించవలెనని తమ ద్వారా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

తరువాత మా జిల్లాలో చేపల పెంపకం గురించి ఒక మాట చెప్పదలచుకొన్నాను. ఈ చేపల పెంపకం గురించి మా జిల్లాలో 2,3 జీపులు తిరుగుతున్నాయి, ఇద్దరు డైరెక్టర్లు ఉన్నారు, 20 మంది ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. 20 మంది మేస్త్రీలు ఉన్నారు. కాని ఇప్పటివరకు ఒక చెరువులో కూడా ఒక చేపపిల్ల పెంచినట్లు లేదు, కనుక ఈ డబ్బు అంతా దండుగ అంటారా, కాదా ? అది సముద్రప్రాంతమున్న పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారికి తెలుసు, కాబట్టి, మా జిల్లాకు సంబంధినంతవరకు మాకు ఈ చేపల డిపార్టుమెంట్లు అక్కరలేదు అనుకొంటాను. సముద్రంలో ఎవరో చేపలు పడతారు; మేము కావలసివస్తే కొనుక్కొంటాము. అందుచేత, మా జిల్లాలో ఈ చేపల డిపార్టుమెంటు తీసివేసి, దానికి పెట్టే డబ్బు ఇంకొక విధంగా ప్రజలకు వినియోగించాలని ప్రార్థిస్తున్నాను. అక్కడ ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. 50,000/– రూపాయలు ఏమో వాళ్ళకు loan ఇవని దానికి అట్లాగే ఉండిపోయింది. రెండు సంవత్సరాల నుంచి డైరెక్టరుకు చెబుతూ ఉంటే, ఒకరికి కూడా loan ఇవ్వలేదు. దీన్ని దరించి నిన్ననే మా జిల్లా నుంచి నలుగురైదుగురు M.L.A.లు టెలిగ్రాములు పంపించారు. మేము direct గా డైరెక్టరుతో చెప్పాము ఇన్‌స్పెక్టరుతో చెప్పాము, అక్కడ ఉన్నటువంటి లోకల్ ఆఫీసర్సుతో చెప్పాము; ఏమీ ప్రయోజనం లేకపోయింది. కాబట్టి మా జిల్లాకు సంబంధించినంతవరకు మాకు ఆ చేపల డిపార్టుమెంటు అక్కరలేదు. మేము సముద్రంలో నుంచి తెచ్చుకుంటాము. దానికి పెట్టేడబ్బు ఇంకొక విధంగా వినియోగించాలని ప్రార్థిస్తున్నాను.

తరువాత పరిశ్రమల గురించి మనవిచేస్తున్నాను. ఇప్పుడు పరిశ్రమలకు పూజ్యులు శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిగారు మంత్రిగా వచ్చారు. మా జిల్లా పరిశ్రమలలో ఇప్పటివరకు ఏవిధమైనటువంటి ముందంజ వేయలేదు. మా జిల్లాలో అనేకమైన

నటువంటి పరిశ్రమలు పెట్టడానికి possibility ఉంది. అగ్గిపుల్లల ఫ్యాక్టరీ పెట్టవచ్చు, ఇంకా ఇతర కర్మాగారాలు, కుటీర పరిశ్రమలు పెట్టవచ్చు, కనుక కొత్తగా వచ్చినటువంటి మంత్రిగారు అక్కడ దర్యాప్తు చేసి అక్కడ కావలసినటువంటి పరిశ్రమలు సమకూర్చే ఏర్పాటు చేయవలెనని మనవిచేసుకొంటున్నాను.

తరువాత గ్రామాదులలో పనిచేసినటువంటి పూజ్యులు శ్రీ సత్యనారాయణ రాజుగారు, irrigation విషయంలో, ఆంధ్రప్రదేశములోని ఈ మూడు కోట్ల మందికి అన్నంపెట్టే దాత అయ్యారు. ఇంతవరకు శ్రీ సంజీవరెడ్డిగారు అన్నం పెట్టారు వారి తేజస్సువల్ల ఎన్నో గ్రామాలు అభివృద్ధికి వచ్చాయి. గ్రామాలలో ఎంతోమంది సంజీవరెడ్డిగారి పేరును శాశ్వతంగా ఉంచుకొన్నారు. అలాంటప్పుడు గ్రామ level లో worker గా పని చేస్తున్నటువంటి శ్రీ సత్యనారాయణ రాజుగారు ఈ గ్రామాదులను దృష్టిలో పెట్టుకొని, శాసనసభ్యులు చెప్పినటువంటి విషయాలు అన్నీ తొందరగా చేసి 300 మంది శాసనసభ్యుల యొక్క మన్నలను పొందవలెనని తమ ద్వారా వినయపూర్వకముగా ప్రార్థిస్తూ, తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు అర్పిస్తూ విరమించుకొంటున్నాను.

*శ్రీ జి. వెంకటరెడ్డి (మిర్యాలగూడ):—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు 1960–61 సంవత్సరానికి రెవిన్యూ పద్దులో స్వల్ప మిగులుగా సమర్పించినటువంటి ఈ బడ్జెట్ ప్రతిపాదనను నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ఈ బడ్జెట్‌లో మన అభివృద్ధి ప్రణాళికల క్రింద 44 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడమేకాకుండా రెండవ పంచవర్ష ప్రణాళిక కోసం 175 కోట్లు ఖర్చుపెట్టి ఆ గమ్యస్థానాన్ని అందుకోగలిగాము. ఈ పరిస్థితులు చాలా ఉత్సాహకరంగా ఉన్నాయి. ఉత్పత్తి కూడా చాలా చురుకుగా జరుగుతున్నదని చెప్పినందులకు మనం చాలా హర్షించవలసి యున్నది. అంతేకాకుండా రానున్న మూడవ పంచవర్ష ప్రణాళికకు కావలసినటువంటి అవకాశాలన్నీ కూడా కల్పించబడినాయి. ముఖ్యంగా మూడవ పంచవర్ష ప్రణాళికలో దేశము బాగుగా అభివృద్ధిచెందవలెనంటె,—నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం కావలసియుంటుంది. దానికి పరిశ్రమలు బాగుగా అభివృద్ధిచెందవలసిన అవసరమున్నది. పరిశ్రమలు బాగుగా అభివృద్ధి కావలెనంటె, వాటికి కావలసిన సాంకేతిక నిపుణులు, చౌక ఇంధనము, అంతేకాకుండా, ప్రజలలో ఉత్సాహము, ప్రజానహకారము కూడ లభించవలసియున్నది. అప్పుడే ఈ పరిశ్రమలు బాగుగా అభివృద్ధిచెందడానికి అవకాశం ఉన్నది. ఈ ప్రణాళికలో అటువంటి సదుపాయాలు కల్పించేందుకు కృషిచేయబడుచున్నది. చౌక యింధనమువకు అనగా electric power కొరకు చేసేటటువంటి కృషిన్నీ, విద్యా, సాంకేతిక నిపుణులను తయారుచేయుటకు చేసేటటువంటి కృషిన్నీ చాలా ప్రశంస

నీయమైనవి అంతేకాకుండా నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం కావలెనంటె, ప్రజలలో labour కు ఈనాడు ఉన్నటువంటి దురభిమానం పోవలెను. ఈనాడు శ్రమకు గౌరవం అనేది లేదు. శ్రమకు గౌరవం అనేది గుర్తించినప్పుడే నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందిగాని లేకపోతే అది ఏమాత్రం పరిష్కారం కాజాలదు. ఈనాడు విద్యా సంపన్నులు అందరుకూడా ఏదో ఉద్యోగాలలో ఉండాలనే ఉద్దేశంతోనే ఉన్నారుగాని ఏదైనా గృహపరిశ్రమలలోగాని, లేక ఇతర కార్యక్రమాలలోగాని పాల్గొనే ఉద్దేశంతో లేరు, కాబట్టి ఈ విషయంలో కూడా ప్రభుత్వము శ్రద్ధతీసుకొని దానికి కావలసిన ప్రచారము ప్రబోధము చేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా వ్యవసాయము, ఆహార విషయాలలో కూడా మనము ఒకటి గమనించవలసి యున్నది. మేలురకపు విత్తనములు ఉపయోగించడంవల్లను, మేలురకపు పనిముట్లు ఉపయోగించడంవల్లను, ఉత్పత్తి ఎంతో పెరుగుతుంది. ఈనాడు మన రాష్ట్రములో ఆహారం ఎక్కువగా ఉత్పత్తి అయినప్పటికి కూడాను, మన రాష్ట్రము చాలవరకు స్వయంపోషకంగా ఉండినప్పటికి కూడా, తరుచుగా ఉండే ఇతర రాష్ట్రములయొక్క వొత్తిడి మన రాష్ట్రంమీద చాలా ఉన్నదనే విషయం కూడా అందరికి తెలిసినటువంటిదే.

ఈనాడు వ్యవసాయ భూమికి, ప్రణాళికలు అమలు జరుగుతున్నందువల్లనైతేనేమి, ఇంకే కారణమువల్లనైతేనేమి, విపరీతముగా వొత్తిడి కలుగుతోంది. అంతేకాదు, ఈనాడు ఆహార ధాన్యాలకు సరైన ధర దొరకనందున commercial crops పండించుచున్నారు. ఈ కారణంవల్ల కూడ కొంతవరకు ఆహారోత్పత్తి తగ్గడానికి అవకాశమున్నది. కనుక ఈ విషయములో మనము చేయవలసిన కృషి చాల ఉన్నది. Conservation of soil కు చేయవలసిన కృషి target ప్రకారం జరగలేదు. ప్రభుత్వం ఈ విషయంలో చాల శ్రద్ధవహించవలసి యుంటుంది. ఈ విధంగా conserve చేసి మన దేశంలో ఉన్న నీటివనరులు అన్నింటిని సమన్వయం చేసి ప్రతి అంగుళం భూమికి నీటిపారుదల సౌకర్యం కలుగజేసిననాడు ఆహార పంటలు, వ్యాపార పంటలు అభివృద్ధి చేసుకొనుటకు అవకాశం ఉంటుంది.

ఈనాడు విమర్శలు అమితముగా చేస్తున్నాము. అన్నిసంఘాలలో అవినీతి హెచ్చుగా పెరిగిపోతోంది దీనిని అరికట్టుటకు ఇక్కడ విపులముగా చర్చించుట వల్ల ప్రయోజనము కలగదని నా ఉద్దేశము. అయితే ఈ విషయము చాల గడ్డు సమస్యగా ఉన్నది. ఏవిధముగా పరిష్కరించవలెననేది బహిరంగంగా విమర్శలు జరుపుటకంటె ఇటు ప్రతిపక్షనాయకుడు, అటు ముఖ్యమంత్రికలిసి ఏవిధమైనచర్యలు తీసుకొంటె ఈ అవినీతి, లంచగొండితనము, నిర్మూలనం అవుతుందో ఆలోచించి

చేయాలని సూచన చేస్తున్నాను. మూడవ ప్రణాళికలో ఎక్కువ ధనాన్ని మనము ఖర్చుపెట్టవలసి యుంటుంది. ఈ అవినీతి పోయినప్పుడే దేశంలో ఉత్సాహం పెరిగి మన ప్రణాళికలకు ప్రజాసహాకారం దొరుకుతుందిగాని లేకపోతే దొరకదని సూచిస్తున్నాను.

ప్రణాళికల అమలులో కూడ చాల జాప్యం జరుగుతోంది. వేసిన ప్రణాళికలు సక్రమంగా సకాలంలో అమలు జరిగేట్లు చూడాలి. ఉదాహరణకు కడప-కర్నూలు లోకలైజేషన్ స్కీము ఉన్నది. దీనికి ఈ సంవత్సరం దాదాపు ఒక కోటి రూపాయలు వేసి ఉన్నారు. Revised estimates లో 65 లక్షలు సూచించారు. వచ్చే సంవత్సరం కేటాయింపులో 22 లక్షలే వేసినారు. ఈ సంవత్సరం ఖర్చుపెట్టవలసిన 1 కోటి రూపాయలకుగాను 65 లక్షలు ఖర్చుపెట్టుతామని revised estimates లో చెప్పి, వచ్చే సంవత్సరములో 22 లక్షలే కేటాయించామని చెప్పడంవల్ల, ఈ కృషి ఎందుకు జరుగుటలేదో తెలియుటలేదు. లోకలైజేషన్ స్కీములో అనేక పనులు చేయవలసియున్నవి. ముఖ్యంగా కడపజిల్లాలో నీటిపారుదల చేయుటకుగాను కె. సి. కెనాల్ నీటిని గాలేరు కుందేరులో వదలి కడప జిల్లాలో ఎక్కువ వైశాల్యాన్ని ఈ లోకలైజేషన్ స్కీములో పారుదల క్రిందకు తీసుకురావడానికి ఉద్దేశించబడినది. ఎక్కువ నీరు ఈ నదులగుండ ప్రవహించడంవల్ల నదుల రెండువేపుల వుండిన గ్రామీణులకు కలిగిన కష్టములను తొలగించుటకు అక్కడక్కడా causeways కట్టడానికి ఏర్పాటైనది. ఆ నిర్మాణానికి కార్యక్రమాలు జరుగుతున్నవి. వాటినన్నిటిని ఈ సంవత్సరం ప్రారంభిస్తారని ప్రజలు ఆశించారు. ఈ లోకలైజేషన్ స్కీము పని సక్రమంగా జరగాలని అక్కడ రెండవ పంట లేకుండా చేశారు. దానివల్ల 10 వేల ఎకరాలకు పైగా ఆహార పదార్థాలు పండించే అవకాశం లేకుండాపోయింది. అంతేగాక తక్కువ మొత్తాన్ని కేటాయించడంవల్ల అచటి పరిస్థితులు మరింత చిక్కుపడతాయని సూచిస్తున్నాము, దీనిని పునరాలోచన చేసి ఆ కాజ్‌వేలు (causeways) అన్నింటిని ఈ సంవత్సరం ప్రారంభించడానికి ప్రయత్నం చేయాలి. ఆ నదులలో నీరు పారితే దాదాపు ఏప్రిల్ వరకు నీరు ఉంటుంది. అక్కడ వర్షాకాలము జూన్ నెలలో ప్రారంభం అవుతుంది. ఇప్పుడు పనులు చేయుట కష్టము. ఈ సంవత్సరం ఎక్కువ అవకాశం ఉన్నది. కాబట్టి ఈ పనులు సక్రమంగా జరిపించవలెనని కోరుతున్నాము.

ఈ బడ్జెటులో కడప, అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో, కరువు కాలములో వేసిన రోడ్లను మరమ్మతు చేయుటకు 15 లక్షలు యిచ్చారు. అయితే కర్నూలు జిల్లాను ఎందుకు తీసివేయబడినది? బహుశా అక్కడ 1958-59 సంవత్సరంలో కరువుకాలములో వేయబడిన మట్టిరోడ్లను జిల్లాబోర్డులో ఉన్న రిలీఫ్ ఫండ్ ఉపయోగించినందున ఆ జిల్లాలో రోడ్ల మరమ్మతులు

ఈ బడ్జెటులో కేటాయించలేదని అనుకొంటాను. ఆ పనులు కరువుపనుల క్రింద జరిగాయి కాబట్టి మంత్రిగారు పునరాలోచించి ఈ జిల్లాకు కూడ కొంత మొత్తాన్ని కేటాయించమని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి):—అధ్యక్షా, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా వచ్చిన తరువాత ప్రవేశపట్టిన రెండవ బడ్జెటు ఇది. వారు చదివిన బడ్జెటు ఉపన్యాసము వింటుంటే ఒక విషయం నాకు జ్ఞాపకం వచ్చింది. మొగల్ సామ్రాజ్యం అంతంలోని ఔరంగజేబ్ కాలంలో వారు బ్రతికి ఉండగా వారికుక్క చచ్చిపోతే చాలమంది వెళ్లి ప్రశంసలు ఇచ్చారట. కాని వారు చచ్చినప్పుడు ఎవ్వరూ చూడలేదట. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి సంజీవరెడ్డిగారితో ఉన్న మిత్రత్వానికి నాకు చాల సంతోషము గలిగింది. వారియందు ఉంచిన విశ్వాసానికి చాలా విషయాలు ప్రస్తావించారు. ఆ ఉపన్యాసము వింటుంటే ఒక విషయం తలంపుకు వచ్చింది. బడ్జెటులో డిమాండ్సు వచ్చినప్పుడు, వాటిమీద డిటైల్సు మాట్లాడుదాము. కాని బడ్జెటు ప్రవేశ పెట్టినప్పుడు పాలసీ విషయాలు చెప్పాలి. పూర్వం ప్రొవిన్షియల్ అటానమీ ప్రవేశపెట్టినప్పుడు పెద్దపెద్ద వారు; కాంగ్రెసు నాయకులు, శాసనసభలకు, పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఒక పర్యాయం సి. పి., బీహార్, బొంబాయి రాష్ట్రాలు వెళ్లి శ్రద్ధగా స్టడీ చేసి వద్దామనే కుతూహలంతో వెళ్తూఉండేవారు. బడ్జెటులో లెక్కలు చూపించడమే గాక పాలసీలు, భవిష్యత్తులో కార్యక్రమాలు కూడ చెబుతూ ఉండేవారు. ఇప్పుడు దానంతటికీ స్వస్తి చెప్పారు. ఏదో సెక్రటరీగారు వచ్చి జాబితా చదివినట్లుగా చదవడం తప్ప బడ్జెటులో ఏమీ కనబడటంలేదు. కొత్త విధానాల గురించి బడ్జెటులో సూచనలు చేయుటలేదు. Routine work కు సంబంధించినవే మహారహస్యంగా, ఒక విధానంగా వేయటానికి ప్రయత్నం చేస్తూ వచ్చారు. ఇప్పుడు కొంచెం మారింది. గవర్నరుగారి ఉపన్యాసంలో గవర్నమెంటు పాలసీని స్థూలంగా తెలియజేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో భారతదేశం పాలసీని స్థూలంగా తెలియజేయడం సంప్రదాయంగా వస్తోంది. కాని బడ్జెటులో దానికి సంబంధించిన సూచనలు కానరాకుండ ఉన్నవి. పితామహులు సుబ్బారావుగారు కూడ చెబుతున్నారు—బయట కాంగ్రెసు సంస్థ చెబుతున్న పాలసీలకు, వాగ్దానాలకు, ఇక్కడ ఆ సంస్థయొక్క ప్రతినిధులు పరిపాలనలో చేస్తున్నప్పుడు ఆ ప్రభుత్వ విధానాలలో ఆ సూచనలు లేకపోగా, ప్రభుత్వ పరంగా చెప్పినవన్నీ వట్టి వాగాడంబరాలుగా ఋజువవుతూ వస్తున్నవి. ఇది ప్రధానంగా గుర్తుంచుకోవాలి—ఆ విషయంలో మాత్రం కొంచెం బాధగానే ఉంటుంది. ఇక్కడ మాట్లాడుతున్నటువంటి వాళ్ళము కూడ యింతో అంతో జైలుకు వెళ్ళి బాధపడ్డ వాళ్ళమే అనే విషయం గుర్తుంచుకోవాలి. అందరము ఒక గురుపు శిష్యులమే. ఆ మమకారం

అనేది మనస్సులో ఉండబట్టే ఈ మాటలు చెప్పవలసి వచ్చినది. మన సంస్థ, మన నాయకులు, అందరు 'ఎందుకీ Revenue Board' అని ఏకరువు పెట్టినవాళ్ళే. కాని నేటివరకు ఆ విషయం గురించి ఆలోచించలేదు. ప్రభుత్వం budget ల మీద budget లు ప్రవేశపెడుతున్నది. మాకు 10 లక్షలు యివ్వలేదు 20 లక్షలు యివ్వలేదు అని చెప్పుకుంటాము. అట్లా గాకుండా policies విషయంలో కూడ మనం పరిశీలించాలి. ఎందుకు ఈ Revenue Board? సాహసించి ఒక రాష్ట్రం అయినా ముందుకు వచ్చి ఏదో ఒకటి చేయకపోతే దీనికి అంతు అంటూ ఉండదు. ఒక ప్రక్క ప్రభుత్వ ఖర్చు విపరీతంగా పెరిగిపోతోంది. పన్నులు వేయకపోతే మంత్రుల యిళ్ళల్లో నుంచి తీసుకువచ్చి ఖర్చు పెట్టరుగదా! అందుచేత పన్నులు వేయాలి. పెరిగిపోతున్న ఖర్చును తగ్గించడానికి మంత్రిగారి కారుకు వేసే petrol లో తగ్గించమనో, N.G.O. లనో లేక ఒక department లో officer ను తగ్గించమనో చెప్పే ఆలోచనకన్న ప్రధానమైన policies విషయంలో ధైర్యంగా ఒక నిర్ణయాన్ని తీసుకుంటే కోట్లు మిగులుతాయి. కొంత బాధ వదులుతుంది. ప్రజా ప్రభుత్వం అంటున్నాం; ప్రజలమీద విశ్వాసంఉంది అంటున్నాం; ప్రజలే ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను, department లను మనం పెంచుకుంటూ పోతూ ఉండేటప్పుడు, వారు కూడ వారి కుటుంబాలు పెరుగుతున్నప్పుడు వేతనాలు ఎక్కువ కావాలని తప్పకుండా అడుగుతారు. ప్రతిపక్షాలు వారిని రెచ్చగొడుతున్నాయి అని అనుకోవడం పొరపాటు. మంత్రి పదవులు చేయడానికి, శాసనసభ్యులుగా ఉండడానికి, స్పీకర్లు అవడానికి, పరిపాలన నిర్వహించడానికి మనం ఎట్లా అర్హులమో, మన సోదర మానవులు (బైట ఉన్న ప్రజలు) కూడ అట్లాంటి అర్హతలు కలిగినవారే. పన్నులు అనే కత్తిని వాళ్ళ నెత్తిమీద పెట్టకుండా ఆలోచిద్దాం అనే తలంపు మన ప్రభుత్వ policy లో కానరాకుండా ఉన్నది. దీని అసలు రోగం అంతా Planning Committee లో ఉన్నది. నేను వారిని నిందించడం లేదు. Planning Committee లో ఉన్న పెద్దలు, నిపుణులు యోగ్యులు అనుకున్నటువంటి వారు ఆ విషయాలు దృష్టిలో పెట్టుకోవడంలేదు; tighten చేసుకుంటూ పోతున్నారు. Planned economy అని అంటూ ఉండే టప్పుడు department ఉండితీరవలసిందే. ఆ ఖర్చు అంతా పెరగవలసిందే అని అంటూ ఉన్నాం. ప్రజలకు బాధ్యత వహించేటటువంటి మంత్రివర్గాలు ఒకటి, రెండు రాష్ట్రాలలో గట్టిగా ప్రయత్నం చేస్తే వారి ద్వారా కొంత మారడానికి వీలుంటుంది. వారు "Taxes పెంచి వ్యవహారం చేయలే"మని చెప్పాలి. ఆ మధ్య రెవెన్యూ బోర్డు మెంబరులను కలుసుకోవడం జరిగింది. "ఏమండి, మీకు చాలా విషయాలలో బాధ్యత ఉన్నది. Prohibition విషయంలో నష్టం సత్యంగదా! మీరు ఏమైనా suggestions ఇస్తారా గవర్నమెంటుకు" అంటే "no, no, no మా

కంఠంలో ప్రాణం వున్నంతకాలం ఏమీ చెప్పలేము" అన్నారు. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారికి తెలియదా ? ఆత్మవంచన చేసుకుంటే ప్రతి వాళ్లు తెలియదని బుకాయించవచ్చు. కాని యిది నగ్న సత్యం. Prohibition fail అయిపోయింది. ఎంతో డబ్బు పోతోంది. దాని నుంచి ఎంత డబ్బు పోగొట్టుకున్నామో అదంతా అనేక taxes రూపాలలో ప్రజల దగ్గర వసూలు చేస్తున్నారు. అది నిరర్ధకమై పోయినప్పటికీ party policy అంటారు. పెద్దలు ఒప్పుకోలేదు అంటారు. పోనీ భారతదేశ మంతటా యిది ఉన్నదా అంటే లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణాలో త్రాగడానికి అవకాశం ఉన్నది. ఆంధ్ర జిల్లాలో లేదు. హైదరాబాదులో free గా త్రాగవచ్చు. బెజవాడలో అయితే పట్టుకుని సంకెళ్లు వేస్తారు. ఏమిటి ఈ policy, ఎందుకు ఈ prestige ? మహాత్మాజీ చెప్పారు అంటారు. మహాత్మాజీ చాల చెప్పారు. మహాత్మాజీ చెప్పింది మనం ఏమీ చేయలేము. మహాత్మాజీ ఫొటో యిక్కడ పెట్టుకుని ఆయన సత్యం చెప్పమంటే మనం అసత్యం చెప్పటం నేర్చుకుంటున్నాము. మహాత్మాజీ బ్రతికి ఉంటే ఈ విధమైన prohibition ను కళ్ళారాచూసి ఉంటే ఆయన ఎప్పుడో ఉపవాసం చేసిఉండేవారు. మనం కూడ మన అభిప్రాయం మార్చుకుని ఉండేవాళ్ళము. వారు చెట్టు క్రింద కూర్చుని ఏమి చెబితే అది వేదవాక్కుగా గవర్నమెంటు పరిగణించేది. అదే ప్రజాభిప్రాయంగా పరిణమిస్తూ ఉండేది. ఇప్పుడు అది అంతా పోయింది. ప్రజాభిప్రాయం ప్రజాప్రతినిధులు చెప్పినది గాదు. ప్రభుత్వోద్యోగులు యిచ్చిన రిపోర్టులే ప్రజాభిప్రాయం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవహారాల గురించి చర్చించేటప్పుడు యింటి ఖర్చుల జాబితా వేసుకున్నట్లుగా రాష్ట్రప్రజల కష్టనిష్ఠురాల గురించే మనం మాట్లాడుతూ ఉంటాము కాబట్టి ప్రధానమైన ఆ విషయం అలాగ వెనకబడి పోతున్నది. controls విషయంలో ఒక పర్యాయం ప్రజలు కాంగ్రెసువారికి గుణపాఠం చెప్పారు. Prohibition విషయంలో కూడ దగ్గర పడుతున్నదని నేను హెచ్చరిక చేస్తున్నాను. ఇది నాకోరకు కాదు, కాంగ్రెసు సంస్థకోరకు. ప్రజలు విసిగిపోయి ఉన్నారు. మళ్ళా ఆ తలంపు వస్తున్నది. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. కాబట్టి చాల తొందరగా ఆలోచించమని చెబుతున్నాను. ఈ విషయమై ప్రభుత్వం చెప్పేమాటలను ప్రజలు వినరు. వినదలచుకోలేదు అనేది ఋజువు అయింది. గీతసత్యాగ్రహం ద్వారా కర్నూలులో ప్రభుత్వం పడింది. ఆ డబ్బు వస్తే అనేక విధములైన అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టుకోవచ్చు. Prohibition Act ను అమలు పరచమని Police staff కు యిచ్చిన తరువాత ఆ department లో ఉన్న discipline పాడు అయింది. ఇప్పుడే ఆంథోని రెడ్డిగారు కూడ సూచించారు. Trees కు tax వేయడానికి శ్రీ వెంకటరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు కూడ ఆలోచింపబడుతోంది అని

అన్నారు. వీరా సొసైటీలు ఫార్సు. పచ్చికల్లు అమ్ముతున్నారు. అది అందరికి తెలిసిన విషయమే. పంచాయితీలకు ఆ ఊరులో ఉన్న టాడీచెట్ల పై పన్ను వేసుకొనే అధికారం యిస్తే నాలుగు డబ్బులు సంపాదించుకుని ప్రభుత్వం యిచ్చే దానితోపాటు—పప్పుతో ఉప్పు కలుపుకొని—వాళ్ళు కూడ గ్రామాలలో పనులు చేసుకొనే దానికి వీలు ఉంటుంది. ఆ అవకాశం కల్పించమని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం ఆర్థిక మంత్రిగారిదృష్టికి తీసుకు రాదలచుకున్నాను. విశాఖపట్టణం beach గురించి 9 లక్షలు యిచ్చినంతమాత్రన ఉత్తరాన ప్రజలు సంతృప్తి పడరు, ఎవరో విలాస పురుషులు, beach లో తిరిగేవాళ్ళకు తప్ప. Irrigation Project ల విషయమై మేము పదేపదే చెప్పుకుంటున్నాము. ఎట్టకేలకు వంశధార విషయంలో నిర్ణయం తీసుకున్నారు. భారతదేశంలో అన్ని ప్రాజెక్టుల కంటె అతి చౌకగా గిట్టుబాటు అయ్యే ప్రాజెక్టు అని చెప్పుకో బడుతున్న శీలేరు ప్రాజెక్టు విషయంలో ఒరిస్సా ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు చూస్తూ ఉంటే చాల విచారంగా ఉన్నది. ఉన్నటువంటి పనిముట్లు, పనివాళ్ళు నిరర్థకం గాకుండా తొందరగా నిర్ణయం తీసుకుని పని చేయించేందుకు ప్రభుత్వం గట్టిగా కృషి చేయాలని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ అమృతలాల్ శుక్లా (సిరిసిల్లా—జనరల్) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన budget ను నేను బలపరచలేకపోతున్నాను. 10, 12 ఏళ్ల నుంచి ఏమీ జరగలేదని కాదు. ఫాక్టరీలు కట్టబడ్డాయి, ప్రాజెక్టులు కట్టబడ్డాయి, దానివల్ల అభివృద్ధి జరుగుతున్నది. కాని ఈనాడు అన్నింటికంటె ప్రధానమైనది ఆహార సమస్య అని మనం తెలుసుకోకపోలేదు. మంత్రిగారు 1959 ఆర్థిక రీతులలో చాల బాగా వేర్కొన్నారు. అందులో వారు ఆ సమస్యను పరిష్కారం చేస్తున్నట్లు గానే వ్రాశారు. మనది ధాన్యంలో మిగులు ఉత్పత్తి చేసే రాష్ట్రం. మొదటి పంచవర్ష ప్రణాళికకన్న 1959 లో ఉత్పత్తి అధికంగా పెరిగిందని ఆర్థిక మంత్రి గారు చెప్పారు. ఉత్పత్తి అధికం అయినప్పటికీ ధరలు బాగా పెరిగిపోయాయి. ఆ ధరల inflation ను, ఆ విసురును వెనక్కు త్రిప్పలేకపోయారు. అయితే ఆహార ధాన్యాల విషయంలో ఆ విసురును వెనుకకు త్రిప్పలేకపోయారనే దృష్టితో విచారించడం చాల శోచనీయం.

అయితే యీనాడు ఆహార సమస్యను పరిష్కరించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? అందుకు సమాధానం బడ్జెటు ఉపన్యాసంలో లేదు. ద్వితీయ

పంచవర్ష ప్రణాళిక ఆఖరు దశలో యీనాడు మనం వున్నాం. మొదటి పంచవర్ష ప్రణాళికలోనే మనమీ ఆహార సమస్యను పరిష్కరించవలయుననుకున్నాం కాని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యీ సమస్యకు పరిష్కారం దొరకక పోగా, పెరిగింది. దీనితోబాటు యితర జీవితావసర వస్తువుల ధరలు కూడా ఆకాశం వైపే చూస్తున్నాయి. వీటికి పరిష్కారములను కనుగొనకుండా ఎన్ని ప్రణాళికలు వేసుకుంటూ పోయినా, ప్రజలు అభివృద్ధిని గాంచరనే విషయం గమనించాలి. ముఖ్యంగా కోతల కాలములో యీ ధరల పెరుగుదల అధికంగా వుంది. ప్రభుత్వం యీ సమస్యలకు యింతవరకు ఒక పరిష్కార మార్గాన్ని కనిపెట్టలేకపోవడం శోచనీయం. ఈ ఆహార సమస్యకు, భూసంస్కరణలకు దగ్గర సంబంధం వున్నదని నేను చెప్పదలచుకున్నాను. వీటికి సంబంధించి మంత్రి గారి ఉపన్యాసములో ఏమీలేకపోవడం, యీ సమస్యల పరిష్కారమునకు వారు తయారుగా లేరనే అనుకోనవలసి వస్తున్నది. ఎన్నో ఏండ్ల నుండి సాగు చేసుకుంటే, అధికాహారోత్పత్తికి చేయూతనిస్తున్న అనేక మందిపై తావాన్లు విధిస్తూ, యింకను యితర యిబ్బందులనేకములకు వారిని గురిచేయడం జరుగుతున్నది. కొందరిని అసలు బేదఖలు చేయడం జరుగుతున్నది. ఈ భూములకు సంబంధించిన సమస్యల తీవ్రతను యీ సభలో ఏ యితర పార్టీలవారు అంతగా గ్రహించినట్లు నేను అనుకోనడం లేదు. ఈ సమస్యలు పరిష్కారము కానిదే ఎన్ని ప్రణాళికలు వేసి ప్రజలను ముందుకు తీసుకుపోదామన్నా, అది భ్రమయే అవుతుందని మరొక సారి మనవిజేస్తున్నాను. ఆకలితో బాధపడుతున్న అనేక వేలమంది ప్రజలు, రైతులు, కూలీలు, చాలీచాలని జీతాలతో నున్న ప్రభుత్వోద్యోగులు, దినదినమూ ఎదుర్కొంటున్న సమస్యలను యీ బడ్జెటు ఎంత మాత్రమూ తీర్చలేని స్థితిలో నున్నదని మనవిజేస్తున్నాను.

ఈ సందర్భంలో ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగము గురించి కూడ రెండు మాటలు చెప్పి నా ఉపన్యాసమును ముగిస్తాను.

పరిపాలనను సక్రమముగా నడపవలయునన్న, పోలీసుశాఖ అవసరమే. నా దృష్టికి వచ్చిన కొన్ని విషయాలు మీ ముందర పెడతాను. ఒకసారి తప్పు చేసి, డిస్మిస్ అయిన వుద్యోగులను, తమ యొక్క యిష్టముతో మంత్రులు మరల వారికి వుద్యోగములను యివ్వడం ఏ విధంగా న్యాయపరిపాలన అనిపించుకుంటుంది? దానివలన ఎటువంటి దుష్ఫలితాలు కలుగుతాయి? ఈ విషయాలేమైనా యోచిస్తున్నారా? ఇకనైనా ప్రభుత్వం యీ విషయంలో చాలా సీరియస్‌గా ఆలోచించక తప్పదని మనవిజేస్తూ, నాకీ అవకాశము నిచ్చినందుకు తమకు ధన్యవాదములర్పిస్తూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ :- రేపు ఉదయం 8-30 గంటలవరకు ఈ సభను వాయిదా వేస్తున్నాను

The House then adjourned till Half past Eight of the Clock on Saturday, the 27th February, 1960.